ప్రజాశక్తి

ఆదివారం 23 మార్చి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పొంచి ఉన్న తాగునీటి ఎద్దడి

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పెరుగుతున్న వేసవి తీవ్రత
- కార్యాచరణ ప్రణాళిక అమలుకు మంజూరవ్వని నిధులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో తాగునీటి ఎద్దడి పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో తాగునీటికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తికాకపోవడం వల్ల అనేక పథకాలు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తగా చేపట్టాల్సిన జలజీవన్ మిషన్ పనులు ఏళ్ల తరబడి శిలాఫలాకాలకే పరిమితమయ్యాయి. గుంటూరు జిల్లాలో మొత్తం 260 రక్షిత నీటి పథకాలు ఉండగా వీటి నుంచి అన్నిగ్రామాలకు సకాలంలో తాగునీరు అందడం లేదు. ఇప్పటికి రాజధాని ప్రాంతంలో నీటి ఎద్దడి ఉంది. తాడికొండలో వారానికి ఒకసారి నీరు సరఫరా అవుతోంది. ఒక్కోసారి 20 రోజులకు ఒకసారి కూడా నీరు రాని పరిస్థితి నెలకొంది. ప్రత్తిపాడు, మేడికొండూరు, ఫిరంగిపురం, పెదకాకాని తదితర మండలాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సరఫరా సరిగా లేదు.

మాచర్ల ప్రాతంలో ట్యాంకర్ వద్ద నీటి కోసం వచ్చిన మహిళలు

ప్రస్తుతం జీలజీవన్ మిషన్ ద్వారా రూ.119 కోట్లతో మొత్తం 604 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు రూ.38.69 కోట్లతో 396 పనులు పూర్తి చేశారు. ఇంకా 136 పనులు జరుగుతున్నాయి. 72 పథకాలు చేపట్టాల్సి ఉంది. జిల్లాలో మొత్తం 144 చెరువులు ఉండగా 90 శాతం నీటితో ఉన్న చెరువులు కేవలం ఐదు మాత్రమే ఉన్నాయి. 75 శాతం నీరు ఉన్న చెరవులు 45, 75 శాతం కంటే తక్కువ ఉన్నవి 67, 50 శాతం లోపు ఉన్నవి 27 ఉన్నాయి. జిల్లాలో వేసవి తీవ్రత దృష్ట్యా నీటి సరఫరాను మెరుగుపర్చేందుకు రూ.86.13 లక్షలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్టు అధికారులు తెలిపారు. అయితే ఇంత వరకు ఇందుకు సంబంధించి నిధుల విడుదల కాలేదు.

వేసవి తీవ్రత పెరుగుతున్నా సాగర్ కాల్వల నుంచి చెరువులకు పూర్తి స్థాయిలో నీరు విడుదల కాలేదు. నాలుగు నెలలుగా జిల్లాలో తగిన వర్షాల్లేక చెరువులు, కాల్వలు ఎండిపోతున్నాయి. తాగునీటికి గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు కూడా నీటిని సరిపడా పెట్టలేకపోతున్నారు. పల్నాడు జిల్లాలో 200 గ్రామాల్లో, గుంటూరు జిల్లాలో 100 గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, సత్తెనపల్లి, వినుకొండ, పెదకరపాడు నియోజకవర్గాల్లో చెరువుల్లో నీరు నిండుకుంటోంది. దీంతో భూగర్భ జలాలు కూడా తగ్గిపోయి గ్రామాల్లోని బోర్లు కూడా పనిచేయడం లేదు.

పల్నాడు జిల్లాలో 335 రక్షిత నీటి పథకాలు ఉండగా వీటి ద్వారా మొత్తం 794 హ్యాబిటేషన్లకు తాగునీరు అందిస్తున్నా కొన్ని పథకాలకు నీటి సరఫరా కావడం లేదు. జలజీవన్ మిషన ద్వారా మొత్తం రూ.231 కోట్లతో 555 పనులు చేపట్టగా ఇప్పటి వరకు 316 పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఇంకా 217 పనులు వివిధ దశలల్లో ఉన్నాయి. ఎంపిల్యాడ్స్ ద్వారా మరో 91 పథకాలు చేపట్టారు. రూ.4.13 కోట్లతో 63 పనులు చేపట్టారు. మొత్తం 136 చెరువులు ఉండగా 22 చెరువుల్లోనే 90 శాతం నీరు ఉంది. 75 శాతం వరకు ఉన్న చెరువులు 57 ఉండగా 50 శాతం పైన ఉన్న చెరువులు 39, 25 నుంచి 50 శాతం లోపు ఉన్న చెరువులు 18 ఉన్నాయి. మాచర్ల, వినుకొండ ప్రాంతాల్లో బోర్లు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. నీటి ఎద్దడిపై పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందించలేదు.

అపర్ణ అపార్ట్‌మెంట్ వద్ద పంట కాల్వలో కలుస్తున్న మురుగునీరును పరిశీలిస్తున్న పి.మధు, వై.నేతాజీ తదితరులు

పంట కాల్వలో డ్రెయినేజీని కలవనివ్వొద్దు

- పటిష్ట వ్యస్థను రూపొందించకుంటే రహదార్ల బంద్
- సమస్య శాశ్వత పరిష్కారంపై నేడు ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం
- ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ కాల్వను పరిశీలించిన మాజీ ఎంపీ పి.మధు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

పొలాలకు నీరందించే ఆంధ్రరత్న పంపింగ్ స్కీం పంట కాల్వలోకి అపార్ట్మెంట్ల నుండి మురుగునీరు, వ్యర్థాలను రాకుండా నివారించాలని రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాల్వను కలుషితం చేయకుండా రైతులకు సహకరించాలని వ్యాపార సంస్థలను, చిరు వ్యాపారులను, స్థానిక ప్రజలను ఆయన కోరారు. కుంచనపల్లిలోని కాల్వను ప్రజా సంఘాల నాయకులతో కలిసి శనివారం పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, కాలుష్యం బారిన పడి ప్రజలు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డ్రెయినేజీ నీరు పంట కాల్వలో కలుస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మురుగు నీరును అధికారులే మోటార్ల ద్వారా బకింగ్‌హామ్ కాల్వలో కలపటం దుర్మార్గమన్నారు. మాంసం, చేపలు విక్రయాలు చేస్తూ, పంట కాల్వలో

పైపుల ద్వారా పంట కాల్వలో కలుస్తున్న డ్రెయినేజి

వ్యర్థాలు వేయడంతో ఈ ప్రాంతంలో దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కుంచనపల్లి సమీపంలోని అపర్ణ బహుళ అంతస్తుల భవనం నుండి మురుగునీరు, వ్యర్థాలు పంట కాల్వలో పెట్టేందుకు పైపులైన్లతో ఏర్పాటు చేశారని, దీనివల్ల పొలాలు చౌడుగా మారరడంతోపాటు రైతులు, కూలీలు చర్మవ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. 30 వేల మందికి విద్యను అందించే కేఎల్ యూనివర్సిటీ రహదారి గుంతల మయంగా మారినా విస్తరణ పనులను వదిలేశారని అన్నారు. ▶ 2లో

ఏప్రిల్ 20 వరకు సాగునీరివ్వాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

నాగార్జున సాగర్ నీటిని వచ్చేనెల 20వ తేదీ వరకు నిరంతరాయంగా విడుదల చేయాలని తహశీల్దార్ భవానీ శంకర్‌కు రైతుసంఘం నాయకులు శనివారం విన్నవించారు. సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాళ్వ పంటగా వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలను రైతులు సాగుచేస్తున్నారని, పంట చేతికి దక్కాలంటే నీటి విడుదల తప్పనిసరని వివరించారు. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని, మరింత అప్పుల్లో కూరుకుపోతారని చెప్పారు. వినతిపత్రం ఇచ్చినవారిలో రైతులు ఆరిమండ రమణారెడ్డి, పోలురాజు పాల్గొన్నారు.

రూ.40.50 లక్షలతో ఉడాయించిన మధ్యవర్తి అరెస్టు

ప్రజాశక్తి - మాచర్ల

పొలం క్రయ విక్రయంలో మధ్యవర్తిత్వం వహించిన వ్యక్తి ఇరుపక్షాలను మోసం చేసి నగదుతో పరావగా పట్టణ ఎస్ఐ సంధ్యారాణి చాకచక్యంతో పట్టుకున్నారని సిఐ ప్రభాకర్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో వివరాలను విలేకర్లకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గ్రామానికి చెందిన బందెల నరసింహారెడ్డి 2022లో దుర్గి మండలం ముటుకూరు గ్రామ శివారులో 6.88 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేయగా సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మైలా మల్లేష్ యాదవ్ సదరు పొలం అమ్మకంలో మధ్యవర్తిగా వ్యవహరించాడు. పొలం కొనుగోలుకు ముందుకు వచ్చిన దుర్గి మండలానికి చెందిన మాదాసు వెంకటేశ్వర్లుకు రూ.70.50 లక్షలకు అమ్మే విధంగా మాట్లాడుకున్నారు. అడ్వాన్సుగా రూ.45 లక్షలను మాదాసు వెంకటేశ్వర్లు మధ్యవర్తి మల్లేష్ యాదవ్‌కు ఇవ్వగా ఆ నగదు నుండి పొలం యజమాని నర్సింహారెడ్డికి

స్వాధీనం చేసుకున్న నగదు, ఆభరణాలను చూపుతున్న సిఐ ప్రభాకర్‌రావు, ఎస్ఐ సంధ్యారాణి... వెనక ముసుగులో నిందితుడు

రూ.30 లక్షలే ఇచ్చి రూ.15 లక్షలు తన వద్దే ఉంచుకున్నాడు. మిగతా నగదు రిజిస్ట్రేషన్ రోజున ఇస్తానన్నాడు. అదినమ్మి ఈ నెల 15వ తేదీన పొలాన్ని మాదాసు వెంకటేశ్వర్లకు నరసింహారెడ్డి రిజిస్ట్రేషన్ చేశాడు. మాదాసు వెంకటేశ్వర్లు ఒప్పందము మేరకు మిగిలిన సొమ్ము రూ.25.50 లక్షలు మల్లేషు యాదవ్‌కు ఇచ్చాడు. ఈ నగదుతో పాటు అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తంలో తన వద్దే వుంచుకున్న రూ.15 లక్షలు ▶ 2లో

ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

అప్పుడు బతిమాలి.. ఇప్పుడు గద్దింపు..

సామాజిక పింఛన్ల పంపిణీ విధుల నుండి మినహాయించాలని అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు

సామాజిక పింఛన్ల పంపిణీ నుంచి మినహాయించాలని కోరుతూ అంగన్వాడీలు స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ గతంలో వాలంటరీల ద్వారా పంపిణీ చేసే ఫింఛన్లను ప్రస్తుతం అంగన్వాడీల చేత చేయిస్తున్నారని చెప్పారు. ఫింఛన్ల పంపిణీ ప్రారంభంలో ▶ 2లో

రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.24 (ఆదివారం - సాయంత్రం)

సహర్ : 4.53 (సోమవారం - ఉదయం)

పంట కాల్వలో డ్రెయినేజీని కలవనివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పన్నుల భారం పెంచుతున్నా పారిశుధ్యాన్ని మాత్రం మెరుగుపర్చడం లేదని విమర్శించారు. భూగర్భ జలాలు కలుషితమై తాగునీటికి జనం అవస్థ పడుతున్నారన్నారు. పటిష్ట డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుంటే తాడేపల్లి, మంగళగిరి ప్రాంతంలో రోడ్లు బంద్ చేస్తామని హెచ్చరించారు. మురుగు నివారణ సమస్య శాశ్వత పరిష్కారం కోసం సిఎస్ఆర్ కళ్యాణ మండపం సమీపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఐక్య కార్యాచరణ కమిటీ సదస్సు నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.నేతాజీ, ఎం.రవి, బి.వెంకటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, పౌర సంక్షేమ సంఘం నాయకులు జె.శేషయ్య, సుబ్బారావు, వి.దుర్గారావు, కె.వెంకటేశ్వరరావు, పి.కృష్ణ, ఎ.రంగారావు, కె.కరుణాకరరావు, వై.బర్నబాస్, కె.బాబురావు, కె.సాంబశివరావు, ఎన్.విజయరాజు, డి.రాజేంద్రబాబు, జి.గోపాలరావు, ఎ.రామారావు, టి.భక్కిరెడ్డి పాల్గొన్నారు.

ఈతకెళ్లి యువ డాక్టర్ మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట

కృష్ణానదిలో ఈతకు వెళ్లి యువ డాక్టర్ కోట రాకుమార్ మృతి చెందిన సంఘటన అచ్చంపేట మండలం ఓర్వకల్లులో శనివారం చోటుచేసుకుంది. ఎంబిబిఎస్ పూర్తి చేసిన రాకుమార్ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తున్నాడు. ఇటీవల కాకినాడలో జరిగిన ఇంటర్వ్యూలో వైద్యునిగా ఎంపికయ్యాడు. కొద్ది రోజుల్లో విధుల్లో చేరాల్సి ఉంది. కొంతకాలంగా గ్రామంలోనే వృద్ధులు, మహిళలకు వైద్యం అందిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం భోజనం అనంతరం స్నేహితులతో కలిసి కృష్ణానదికి ఈతకు వెళ్తున్నాని చెప్పి వెళ్లిన రాకుమార్ మృతి సమాచారం ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది. తల్లిదండ్రులు జయరావు, సరోజిని కుప్పకూలిపోయారు.

భూ వివాదాలపై తహశీల్దార్ వద్ద వాదనలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

భూమి వివాదాలకు సంబంధించిన వాదనలు శనివారం స్థానిక తహశీల్దార్ కిరణ్‌కుమార్ వద్ద జరిగాయి. ఆర్.ఓ.ఆర్. అప్పీల్స్ ఐదు కేసులకు సంబంధించిన ఇరుపక్షాల వారి దస్తావేజులను తహసీల్దార్ కిరణ్‌కుమార్ న్యాయవాదుల సమక్షంలో పరిశీలించి, వారి వాదనలను విన్నారు. ఆర్.ఓ.ఆర్.అప్పీల్ అనేది హక్కుల రికార్డు కి సవరణలు లేదా దిద్దుబాట్లకు సంబంధించి తహశీల్దార్ జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకంగా అప్పీల్‌ను సూచిస్తుంది. అనంతరం 30 రోజుల్లోపు రెవెన్యూ డివిజనల్ అధికారికి చేరుతుంది.

రూ.40.50 లక్షలతో ఉడాయించిన మధ్యవర్తి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం రూ.40.50 లక్షలతో మల్లేష్ యాదవ్ ఉడాయించాడు. నరసింహారెడ్డి ఎన్నిసార్లు ఫోన్ చేసినా మల్లేష్ యాదవ్ స్పందించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ సంధ్యారాణి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మల్లేష్ యాదవ్ చిత్తూరు జిల్లాలో ఉన్నట్లు గుర్తించి, ప్రత్యేక బృందంతో అదుపులోకి తీసుకుని రూ.20 లక్షలను రికవరీ చేశారు. నిందితుణ్ణి మాచర్ల కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించారు.

అప్పుడు బతిమాలి.. ఇప్పుడు గద్దింపు..

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి లేదా రెండు నెలలు మాత్రమేనని చెప్పి తొమ్మిది నెలలుగా చేయిస్తున్నారని అన్నారు. తొలినాళ్లలో బతిమాలి ఇప్పుడు గద్దిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. మందడం గ్రామంలో అంగన్వాడీ టీచర్ భర్త ఐసీయూలో, కొడుకు కాలు విరిగి బెడ్ మీద ఉన్నప్పటికీ బెదిరించి మరీ డ్యూటీ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా సమస్యలను ఎంపిడిఒ శిల్పాకు విన్నవిస్తుండగా ఆమె కసురుకుంటూ చేపల మార్కెట్‌ల ఏమిటంటూ హేళనగా మాట్లాడారని నాయకులు మండిపడ్డారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు స్వర్ణలత,అన్నామణి, కరీమూన్,రజని, తులసి పాల్గొన్నారు.

బార్-రెస్టారెంట్ నిర్వాహకుల ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : వైన్స్ షాపులను రెస్టారెంట్ మాదిరి నడుపుతున్న నేపథ్యంలో తమకు వ్యాపాంల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బార్ అండ్ రెస్టారెంట్ల వ్యాపారులు శనివారం దుకాణాలకు తాళాలు వేసి ప్రకాష్ నగర్‌లోని ఎక్సైజ్ శాఖ జిల్లా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ నారాయణ, సానికొమ్ము కోటిరెడ్డి మాట్లాడుతూ వైన్ షాపుల వద్ద బార్ - రెస్టారెంట్‌లను మించేలా మద్యం సేవించేందుకు అనధికారికంగా అన్ని సౌకర్యాలు కల్పించడం అధికారులు చోద్యం చూడడం వెనుక ఎవరి ప్రయోజనం ఉందని అన్నారు. నరసరావుపేట పట్టణ పరిధిలో మొత్తం 17 బార్ అండ్ రెస్టారెంట్‌లు ఉన్నాయని ప్రత్యక్షంగా 400 మంది, మరో 400 మంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని, అటువంటిది తమ జీవనమే కష్టంగా మారిందని అన్నారు. లైసెన్స్ ఫీజులు చెల్లించేందుకు రూ.లక్షలు అప్పులు చేసి వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుత పరిస్థితుల్లో అద్దెలు, విద్యుత్ బిల్లులు, వర్కర్లకు జీతాలు ఇవ్వలేక పోతున్నామని అన్నారు. ఇదే సమస్య పై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించాలని కోరారు. దీనిపై ఎక్సైజ్ సిఐ కె.సోమయ్య మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్, మద్యం దుకాణాల వారు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : ANANTAPUR

O.S.No.81/2018

Between:
M.Jaganmohan Chowdary, S/o.M.Venkataramanappa, D.No.11-1-375, Aravinda Nagar, Anantapuram Town ...Plaintiff

And

V.Pichaiah, S/o.V.Ramakotaiah, R/o.Oppicherla Village, Karampudi Mandal, Guntur District. ...Defendant

NOTICE TO THE DEFENDANT

To.
V.Pitchaiah, S/o.V.Ramakotaiah, Major, resident of Oppicherla village, Karampudi Mandal, Guntur District.

Please take notice that the Plaintiff has filed the above case for recovery of amount due under pro note and the same is posted to **01-04-2025** for your appearance. You are directed to appear before this Honble court on **01-04-2025 at 10-30 A.M.**, in person or through an advocate without fail, otherwise the matter will be dicide set exparte.

(By Order of the Court)

P.RAVINDRANATHA REDDY
Advocate for the Plaintiff
Anantapur. Cell: 9441074100.

పత్రికా ప్రకటన

నా క్లయింటు షేక్ అబ్దుల్ రహమాన్ తండ్రి షేక్ బుడే. **R/O.** ప్రత్తిపాడు గ్రామము, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా వారి సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా! ఈ దిగువ షెడ్యూల్ ఆస్థికి సంబందించిన యాజమాన్య బదిలీ రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెంబరు **1486/2021**, తేదీ: **15-06-2021**, Registered at SRO, ప్రత్తిపాడు.

షెడ్యూల్ (1 వ అయిటం) :- గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్.డి.ఇలాకా ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ, ప్రత్తిపాడు గ్రామ డి.నెం - **161/ఎ**) స్థలమున్ను, సదరు స్థలములోని అసెస్మెంటు నెం- **2165**, డోర్ నెం **11-165** రుగల ఆర్.సి.సి. డాబాకు హద్దులు. తూర్పు: 2వ అయిటం జాయింటు నడవ హద్దు. అ. **33 -6** అం. లు, దక్షిణం: షేక్ చత్తన్న పెంకుటిల్లు స్థలము హద్దు అ **21-0**-లు, పడమర : షేక్ సుభానీ తండ్రి హైదర్ సాహెబు డాబా స్థలం హద్దు 6. **33-6** అం. లు, ఉత్తరం: పంచాయితీ బజారు హద్దు. **6.2-6** అం. లు. యీ హద్దుల మధ్య గల చ.గ. **81** లు లేక **67 - 6** చ. మీటర్లు స్థలమున్ను, యిందులోని గ్రౌండు ఫ్లోర్ చ **6.552**లు ఆర్.సి.సి. డాబా చ. **6.26** A.C.C. రేకుల లెట్రిన్, 1వ అంతస్థ చ. అ. **240**లు A.C.C రేకుల పంచ, ఎస్.సి.నెం.- **3396**రు, ఎస్.సి.నెం.- **4105** ర్లు, గల కరెంటు మీటర్లు, నీటి కుళాయి, యావద్విశిష్ఠ కప్పు, కలపసామానులతో సహా..

2-వ అయిటం :- గుంటూరు డి॥, ప్రత్తిపాడు సబ్ డి॥, ప్రత్తిపాడు గ్రామ పంచాయితీ యేరియా యిలాకా, ప్రత్తిపాడు గ్రామ డి. **30 - 761/ఎ** రు లోని జాయింటు నడవకు హద్దు. "తూర్పు :- జాయింటు నడవ హద్దు అ. **41.3** అం. లు, దక్షిణం :- షేక్ చత్తన్న స్థలము హద్దు **5. 4-6** అం. లు, పడమర :- **1** వ అయిటం ఆస్థి హద్దు అ. **41-3** అం.లు, ఉత్తరం:- పంచాయితీ బజారు అ. **4-6** అం.లు, యీ హద్దుల మధ్య గల చ.గ. **20** లేక **16.7** చ. మీటర్లు జాయింటు నడవలో మాకు గల **1/2** వంతు హక్కునూ. ఎగువ షెడ్యూల్ దాఖలా ఆస్థికి **47/1940 & 591/1996** లుగల లింక్ డాక్యుమెంట్స్‌గా ఉన్నవి. ఎగువ షెడ్యూల్ దాఖలా ఆస్థులకు రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం - **1486/2021** లోని సభ్యులు మాత్రమే కాకుండా ఆస్థులకు ఇంకెవరైనా హక్కుదారులుగానీ, వారసులుగానీ ఉన్నయెడల ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్కి తెలియజేయగలరు. ఎగువ షెడ్యూల్ ఆస్థుల మీద నా క్లయింటు షేక్ అబ్దుల్ రహమాన్ తండ్రి షేక్ బుడే PIRAMAL CAPITAL AND HOUSING) FINANCE LIMITED (PCHEL) నందు రుణం (లోను) పొందుచున్నారు. కావున సదరు ఆస్థిపై ఏ విధమైన అభ్యంతరములు ఉన్నయెడల 7 (ఏడు) దినములలోగా ఈ దిగువ సంతకం దారుడి అడ్రస్కు లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరములు లేవని భావించి లోన్ పొందుట జరుగును. గడువు తరువాత ఏ విధమైన క్లేమ్లు, అత్యంతరములు నా క్లయింటు లేదా రుణ దాతను ఏ విధమైన స్థరపరచజాలమని యావన్మందికి తెలియజేయుచున్నాము.

నాగవీరాంజనేయులు కోట, న్యాయవాది.
గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు
పల్నాడు రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా
సెల్ నెం. - **9492988811**

By Court order

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

EP No : 24/23
in
OS No : 10/19

వెలగలేటి మోహనరావు S/o కృష్ణమాచారి, పాలపర్రు విలేజ్ పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా ....D.H.R

And

చెన్నకేశవుల భరత రామారావు S/o రామకోటయ్య D.No : 2-2-4(1)A పుట్టా రాఘవయ్య మిల్ రోడ్ శ్రీలక్ష్మి నిలయం, రామలింగేశ్వరపేట, తెనాలి పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా

To

చెన్నకేశవుల భరత రామారావు S/o రామకోటయ్య D.NO.2-2-4(1)A పుట్టా రాఘవయ్య మిల్ రోడ్ శ్రీలక్ష్మి నిలయం, రామలింగేశ్వరపేట, తెనాలి పోస్ట్ and మండలం, గుంటూరు జిల్లా ....J.D.R

పై నెంబరు పిటిషనరు మీపై E.P ని దాఖలు చేయగా J.D.R అయిన మీరు కోర్టు నుండి ఎన్నీసార్లు నోటీసులు పంపిననూ జారీకానందున పై నంబరు E.Pలో మీరు హాజరగుటకు ది :11-4-2025కి వాయిదా వేసినారు గాన సదరు తేదీన ఉదయం గం.10-30 నిలకు మీరు స్వయముగా గానీ మీతరపు అడ్వకేట్ గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హజరై మీ అక్షేపణలు తెలుపుకొనని ఎడల పై నంబరు E.P No :24/23 In OS No :10/19 నందు మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

చీరాల
తేదీ : 21-03-2025

ఇట్లు
కొణికి శేషగిరి రావు
D.ఝాన్సీ
బోయిడి కొటేశ్వరరావు
పిటీషనర్ తరపు అడ్వకేట్స్, చీరాల
సెల్ : **9440707914**

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:TENALI
OS.No.544/2024

Between: Bank of Baroda Angalakuduru, Main Road, Tenali Mandal, Guntur District Rep by its Senior Manager K.Nava Jyothi.
2nd Defendent: Chodavarapu Sudhakar, S/o. Murali Mohan, 48 years, R/o. D.No.2-34-4, Old DSP Office, Nandulapet, Tenali, Guntur District.

సదరు పత్రిక ప్రకటన మూలముగా తెలియజేయపరుచునది. శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు ఈ క్రింది అడ్రసుకు దావా సమనులు మీకు పంపించినను అమలు కాకపోవుట మూలముగా మరియు రిజిష్టారు పోస్టు ద్వారా కూడా అమలు జరుగకుండుట వలన కోర్టు వారు సమనులు అమలు నిమిత్తము Substituted Services క్రింది ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు. గాన ఈ పత్రికా ప్రకటన ఇవ్వడమైనది. ఈ ప్రకటన చూసి శ్రీ కోర్టు వారి యెదుట మీరు ది.16-04-2025 తేదీన హాజరు కాగలరని తెలియపరచటమైనది

టు
చోడవరపు సుధాకర్, S/o మురళి మోహన్, డోర్.నెం.2-34-4, వయస్సు 48 సం॥లు పాత డివిజనల్ పోలీసు ఆఫీసు దగ్గర, నందులపేట, తెనాలి, గుంటూరు జిల్లా.

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయము - చదలవాడ

ఆర్.ఓ.సి. నెం. **0009/GP/Misc/2025** తేది : **22/3/2025**

బాపట్ల జిల్లా వేమూరు (మం), చదలవాడ గ్రామ పంచాయతికి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్‌లో చూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే **27.03.2025** తేది గురువారం సాయంత్రం **3.00**గం.ల వరకు స్వీకరించబడి, అదే రోజు **4.00**గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరును జతపరచవలెను. ఇతర విషయములకు ఆఫీసు పనిచేయు వేళలయందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామలనుల వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	100.00
2	2025-26 సం॥మునకు మంచినీటి పంపుల విడి భాగములు సరఫరా చేయుట	100.00
3	2025-26 సం॥మునకు పి.డబ్ల్యు.ఎస్. సామానులు సరఫరా చేయుట	100.00
4	2025-26 సం॥మునకు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	50.00

షరతులు వర్తిస్తాయి : అంతిమ నిర్ణయాధికారము గ్రామ పంచాయతికి కలదు

సం॥ యం.ఆంజనేయప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, చదలవాడ

గ్రామ పంచాయితీ కార్యాలయము, వెంకటపాలెం
టెండరు ప్రకటన

తేది: **21 /03/2025**

గుంటూరు జిల్లా,తుళ్ళూరు మండలం,వెంకటపాలెం గ్రామ పంచాయితీకి 2025-26 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 28-03-2025వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ఎ ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
01.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట టెండరు ధరావత్తు	రూ.200-00
02.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2025-26 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
04.	2025 - 26 సం॥నకు గ్రామ పంచాయతీలో టెండరు పద్ధతిపై పనిచేయుటకు పోస్టులు - 6 1 స్వీపర్(కం) డ్రైన్ క్లీనర్ పోస్టులు 5 స్వీపర్ పోస్టు-1 ఒక్కొక్క పోస్టుకు ధరావత్తు	రూ 50లు

(సం॥) ఎం.శివరామకృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, వెంకటపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయం, పిడపర్తిపాలెం
టెండర్ నోటిసు

ఆర్.సి.నెం. 01/2025 తేది: 22/03/2025

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము పిడపర్తిపాలెం గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్థిక సంవత్సరము సప్లే చేయుటకు గాను సీల్డ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లను ది. 27-03-25 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పోందిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాణి టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వికరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లేచేయుట	50
2.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన pws సామాన్లు సప్లేచేయుట	50
3.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన పంపు సామాన్లు సప్లేచేయుట	50
4.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లేచేయుట	50

మాధురి బద్ధిగం పంచాయితీ కార్యదర్శి
పిడపర్తిపాలెం

గ్రామ పంచాయితీ కార్యాలయం, నందివెలుగు
టెండరు నోటీసు

ROC. No:- 04/2025 తేది:-22-03-2025

గుంటూరు జిల్లా, తెనాలి మండలం. నందివెలుగు గ్రామపంచాయితీ కార్యాలయం నందివెలుగులో ఈ క్రింద తెలుపబడిన పనులను ది:-01-04-2025 నుండి 31-03-2026 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది:-01-04-2025 మధ్యాహ్నం గం.2:00 ల వరకు ఈ క్రింది సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం:3:00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును.సకాలంలో రాని టెండర్లు దరఖాస్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన PH సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
2.	2025-26 సంవత్సరమునకు ఈ గ్రామపంచాయితీకి అవసరమైన చేతి పంపు సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
3.	2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	200-00
4.	2025-26 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన ఎలక్ట్రికల్ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	200-00
5.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు స్వీపర్లుగా పనిచేయుట మొత్తం పోస్టులు - 8	100-00
6.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది: 01-04-2025 నుండి 31-03-2026 వరకు ట్రాక్టరు డ్రైవరు గా పనిచేయుట.	100-00
7.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు చేతి పంపు మెకానిక్ గా పనిచేయుట.	100-00
8.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు ఎలక్ట్రిషియన్ గా పనిచేయుట.	100-00
9.	టెండరు పద్ధతిపై ఈగ్రామపంచాయితీలో ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు స్విచ్ బోర్డు ఆపరేటర్ గా పనిచేయుట.	100-00
10.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది: 01-04-2025 నుండి 31-03-2026 వరకు	100-00

బి.హేమ కుమారి, పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ నందివెలుగు.

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయము – తుమ్మపూడి

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, తుమ్మపూడి గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 24-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయు వారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించి రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. దరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళలయందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు పి.డ.బ్ల్యు.యస్. సామానులు సరఫరా చేయుట	500.00
3	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ట్యూబ్‌వెల్ సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	100.00
5	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు (2) మనుషుల సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
6	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ట్యూబ్ వెల్ మెకానిక్ పోస్టు (1) మనిషిసర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
7	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00

సం॥ ఎ.రవికుమార్
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, తుమ్మపూడి

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయము – తుళ్ళూరు

గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, తుళ్ళూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలులో చూపిన సామానులు సఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతి కార్యాలయములో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 28.03.2025 తేది మధ్యాహ్నం 3.00గం. వరకు స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం. 3.30లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడిన టెండరు దాఖలా చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జతపరచి టెండరు దాఖలా చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరింబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. వివరములకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు పి.డ.బ్ల్యు.యస్. సామానులు సరఫరా చేయుట	200.00
3	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	200.00
5	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు (6) మనుషుల సర్వీసు కొరకు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	600 (ఆరు పోస్టులకి)
6	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	100 (ఒక్క పోస్టుకి)
7	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై మోటారు ఆపరేటర్ పోస్టులు (2) మనుషుల సర్వీసు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	200.00 (రెండు పోస్టులకి)
8	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ట్యాంక్ వాచర్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	100.00 (ఒక్కపోస్టుకి)
9	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై టర్న్ కాక్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	100.00 (ఒక్కపోస్టుకి)
10	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనుషుల సర్వీసు కొరకు (01.04.2025 నుండి 31.03.2026 వరకు)	100.00 (ఒక్కపోస్టుకి)

సం॥ రమావత్ రమణ,
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, తుళ్ళూరు.

ది అమరావతి మహిళా సాధికారత మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్. గంగానమ్మపేట, తెనాలి.

No. AMC/GNT/DCO/2016/3541

బంగారు వస్తువుల బహిరంగ వేలము

ఈ క్రింద తెలిపిన ఖాతాదారులు ఆయా ఖాతాల క్రింద తమ బంగారు వస్తువులు సొసైటీలో హామీ పెట్టి తీసుకున్న రుణములు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ బాకీలు చెల్లించనందున మరియు గడువు ముగిసినందున దిగువ తెలిపిన బంగారు వస్తువులను ది. 29-3-2025వ తేదీ శనివారం ఉదయం 11-00 గం.ల నుండి సొసైటీ కార్యాలయంలో వేలం వేయబడును.

పాటలో పాల్గొనుటకు ఆసక్తి కలవారు వేలంపాటకు ముందుగా రూ.5,000/-లు డిపాజిట్టు చేయవలెను. వేలంపాటను ఆయా ఖాతాదారులు తమ బాకీలు చెల్లించే యెడల , ఎట్టి కారణం చూపకుండా వేలం నిలుపుదల చేయుటకు సి.ఇ.ఓ. గారికి అధికారము కలదు. డిపాజిట్లు సొమ్ము వేలం పాట అనంతరం తిరిగి ఆయా డిపాజిట్ దారులకు చెల్లించబడును. అవసరమైన వివరములు ఆఫీసు పనివేళలలో స్వయంగా హాజరై తెలుసుకొనవచ్చును.

క్ర.సం.	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	బంగారు వస్తువుల వివరం
1.	363	గొడవర్తి బాలశ్వేత	రాళ్ళ గాజులు 1 జత, బుట్టలు 1 జత, లక్ష్మీదేవి నక్లెస్, చిన్న నక్లెస్, 1 రాళ్ళ నక్లెస్
2.	364	గొడవర్తి బాలశ్వేత	లక్ష్మీదేవి చౌకర్-1, పచ్చల కెంపుల హారం-1, లక్ష్మీదేవి స్టోన్ హారం-1, నల్లపూసల గొలుసు-1, పాపిడి బిళ్ళ-1, మాటీలు.
3.	365	గొడవర్తి అవినాష్ గుప్తా	కెంపులహారం, నల్లపూసలు-1, డిజైనర్ చైన్-1, మాటీలు 1 జత, బ్రాస్‌లెట్-1, చైన్‌లాకెట్-1, దిద్దులు జత-2, అడ్డశీల-1, గుండ్లు-4
4.	366	గొడవర్తి అవినాష్ గుప్తా	రాళ్ళ నక్లెస్-1, ఉంగరాలు-11, జాలరిపోగులు-3 జతలు సూత్రాలు-2

\- సి.ఇ.ఓ.
ది అమరావతి మహిళా సాధికారత మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ త్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.
గంగానమ్మపేట, తెనాలి.

గ్రామ పంచాయితీ కార్యాలయం,దావులూరు
టెండర్ నోటిసు

ఆర్.సి.నెం. 01/2025 తేది: 21/03/2025

గుంటూరు జిల్లా కొల్లిపర మండలము దావులూరు గ్రామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది ఉదాహరించిన సేవలు చేయుటకు గాను మరియు ఈ గామ పంచాయితీకి అవసరమైన ఈ క్రింది సామాన్లు 2025-2026 ఆర్ధిక సంవత్సరము సప్లై చేయుటకు గాను సీల్డ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లను ది.28-03-2025 వ తేది సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునుకి గాని వారి అనుమతి పోందిన వారికి గాని అందచేయవలసినదిగా కొరటమైనది సకాలంలో రాణి టెండర్లు దారావత్తు లేని టెండర్లు స్వికరించ బడవు ఇతర వివరాలు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకోన వచ్చును.

షెడ్యూలు

వ.నెం	2025-2026 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్
1.	ఈ గ్రామ పంచాయితీకి 2025-26 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన ఎలక్ట్రీషియన్-1	50
2.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన PWS స్కీం ఆపరేటర్-1	50
3.	ఈ గ్రామ పంచాయితీకి 25-26 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన స్వీపర్స్-3	50
4.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన పి.హెచ్ సామాన్లు సప్లేచేయుట	50
5.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన pws సామాన్లు సప్లేచేయుట	50
6.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన పంపు సామాన్లు సప్లేచేయుట	50
7.	ఈ గ్రామ పంచాయితీకి 2025-2026 ఆర్ధిక సంవత్సరమునాకు అవసరమైన స్టేషనరి సామాన్లు సప్లేచేయుట	50

కె.నాగర్జున, పంచాయితీ కార్యదర్శి
దావులూరు

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయము – తక్కెళ్ళపాడు

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, తక్కెళ్ళపాడు గ్రామ పంచాయితీకి 2024 - 20205 సం॥మునకు దిగువ తెల్పిన షెడ్యూల్ దాఖలా సామానులు / మనుషుల సర్వీసు కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు పంచాయతి కార్యాలయమునందు 29.03.2025వ తేది మధ్యాహ్నం గం.12.00ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.2.00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షమున పంచాయతి కార్యదర్శివారిచే టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూల్ దాఖలా ధరావత్తులను చెల్లించి రశీదులను టెండర్లకు జతచేయవలెను. ధరావత్తులు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. టెండర్లు తిరస్కరించుటకు లేక ఆమోదించుటకు కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పని వేళలయందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	100.00
2	2025-26 సం॥మునకు పి.డ.బ్ల్యు.యస్. సామానులు సరఫరా చేయుట	100.00
3	2025-26 సం॥మునకు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	100.00
4	2025-26 సం॥మునకు కరెంటు సామానులు సరఫరా చేయుట	100.00
5	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై మోటారు డ్రైవరు పోస్టు(1) మనిషి సర్వీసు కొరకు	50.00
6	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై టర్న్ కాక్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు	50.00
7	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై పంప్ ఆపరేటర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు	50.00
8	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై మైక్రోఫిల్టర్ ఆపరేటర్ కం డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు	50.00
9	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై స్వీపరు పోస్టులు (12) మనిషి సర్వీసు కొరకు	50.00
10	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు	50.00
11	2025-26 సం॥మునకు క్రొత్తగా టెండరు పద్ధతిపై డ్రైన్ క్లీనర్ పోస్టు/ (2) మనిషి సర్వీసు కొరకు	50.00
12	2025-26 సం॥మునకు క్రొత్తగా టెండరు పద్ధతిపై చెరువు కట్ట వాకింగ్ ట్రాక్‌పై నీరు పెట్టుటకు స్వీపరు పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు	50.00
	(01.04.2025 నుండి 31.03.2026 వరకు)	

సం॥ పిట్టు శ్రీనివాసులరెడ్డి
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, తక్కెళ్ళపాడు

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి, డాక్యుమెంట్ నెం.4181/2015

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, ఇందిరా నగర్, డోర్.నెం.5-165/A రు వాస్తవ్యులు కోలా వీరాంజనేయులు గారి కుమారుడు కోలా నాగ రవీంద్ర, వయస్సు 48సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ కోలా నాగ రవీంద్ర మంగళగిరి మండలం, నవులూరు గ్రామం నందు సర్వే నెం.801/1, 801/2లో గల ప్లాట్ నెం.9 లోని దక్షణం వైపు గల చ.గ 106.66లు ఖాళీ నివేశన స్థలం కలదు. జీరాక్స్ నిమిత్తం యర్రబాలెం నుంచి మంగళగిరి వచ్చుటకు బైకు పై బయలుదేరి వచ్చుచున్న మార్గం మధ్యలో యర్రబాలెం సెంటర్‌లో చూడగా డాక్యుమెంట్ యర్రబాలెం సెంటర్‌లో పోయినవి. సదరు డాక్యుమెంట్ నెం.4181/2015, ది.16-03-2015న ఎస్.ఆర్.ఓ మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికినను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి, మంగళగిరి సబ్ డి.యిలాకా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామం పంచాయితీ ఏరియాలో చేరిన నవులూరు గ్రామం తాలూకు డి.నెం.801/1ఏరు య.3.57సెంట్లు న్నూ, డి.నెం.801/2ఏ రు య.4.24 సెంట్లున్నూ వెరశి రెండు నెంబర్లు ఏకఖండముగా యున్న య.7.81 సెంట్లు మింజుమలె య.5.12 సెంట్లలో ఈ .యస్.ఆర్ గార్డెన్స్ వారి వి.జి.టి.యం ఉడా వారి యల్.పి.నెం.4/2007/యం.జి.యల్, ఫైల్ నెం.సి3-121/2007రుగా అప్రూవల్ పొందబడినటువంటి నవులూరు గ్రామ పంచాయితీ డోర్.నెం.1-141రుకు సమీపమున, ప్లానుదాఖలా ప్లాటు నెం.9రులోని దక్షణవైపున చ.గ.106.66లు ఖాళీనివేశన స్థలమునకు హద్దులు హద్దులు:-

తూర్పు: అ.40లు వెడల్పు గల రోడ్డు హద్దు అ.16.00లు

దక్షిణం: గోలి నరేష్ గారి ప్లాటు నెం.8రు స్థలం హద్దు అ.60.00లు

పడమర: ఓపెన్ స్థలం హద్దు అ.16.00లు

ఉత్తరం: ఈ రోజున కోలా నాగవీరప్రతాప్ గారు హరిరామలక్ష్మి గారి వలన విక్రయంపొందిన ప్లాటు నెం.9రులో భాగం స్థలంహద్దు అ.60.00లు

ఈ హద్దుల మధ్య చ.గ.106.66లు లేక చ.మీ.89.18ర్లు ఖాళీనివేశన స్థలం. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్సనకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే బాధ్యులు

మంగళగిరి,
తారీఖు:22-03-3035

బుల్లా చందు,B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు,B.A, L.L.B.
అడ్వకేట్ నోటరీ,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
డోర్.నెం.5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్.9394076578

టెండరు ప్రకటన
గ్రామ పంచాయతి కార్యాలయము – చిలువూరు

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూలులో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 24-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయు వారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించి రశీదును జతపరచి టెండరు దాఖలు చేయవలెను. దరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళలయందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	200.00
2	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు పి.డ.బ్ల్యు.యస్. సామానులు సరఫరా చేయుట	500.00
3	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు ట్యూబ్‌వెల్ సామానులు సరఫరా చేయుట	200.00
4	2025-26 సం॥మునకు గ్రామ పంచాయతికి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	100.00
5	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై స్వీపర్ పోస్టులు (8) మనుషుల సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
6	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ఇంజన్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
7	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై పంపు మెకానిక్ పోస్టు (1) మనిషిసర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
8	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
9	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై ట్రాక్టర్ డ్రైవర్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00
10	2025-26 సం॥మునకు టెండరు పద్ధతిపై కంప్యూటర్ ఆపరేటర్ పోస్టు (1) మనిషిసర్వీసు కొరకు (01 - 04- 2025 నుండి 31-03-2026 వరకు)	50.00

సం॥ యం.శరత్
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, చిలువూరు

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - యడ్లపాడు

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రమైన యడ్లపాడులో శనివారం వాలీబాల్ పోటీలు నిర్వహించగా విశ్రాంత ఉపాధ్యాయులు జొన్నలగడ్డ శేషయ్య ప్రారంభించారు. మండల స్థాయిలో పోటీలకు 14 జట్లు నమోదు చేసుకోగా విజేతలకు ఆదివారం సాయంత్రం బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. పోటీలను బి.పీటర్, కె.దిలీప్, అశోక్, మధు, ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు.

సాఫ్ట్‌లో వినుకొండ క్రీడాకారునికి పతకం

ప్రజాశక్తి - వినుకొండ

ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఎంపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.పవన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపారు. గుంటూరు వద్ద చౌడవరంలోని ఆర్‌విఆర్‌జెసి ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 18, 19, 20 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన టోర్నీలో ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బంగారు పతకం సాధించగా జట్టుకు వినుకొండకు చెందిన జి.పవన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు.

సహకార సంఘాల్లో ఆన్‌లైన్ లావాదేవీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సహకార సంఘాల్లో ఇకపై అన్ని లావాదేవీలూ ఆన్‌లైన్ ద్వారానే నిర్వహించాలని జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ చెప్పారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 సందర్భంగా శనివారం నరసరావుపేట లోని జిడిసిసి బ్యాంక్ ఆవరణలో పిఎసిఎస్ సీఈఓలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. వాణిజ్య బ్యాంక్‌ల మాదిరి సహకార సంఘాలు పని చేయాలని, అవసరమైతే అందుకు తగిన ఫర్నిచర్ సమకూర్చుకుని సభ్యులకు ఆన్లైన్ సేవలు అందించాలని చెప్పారు. అన్ని పిఏసిఎస్‌లు ముందుగా నెట్‌వర్క్ పని తీరు పరీక్షించుకోవాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. రియల్ టైమ్ ఎంట్రీ ప్రారంభించాలని, ఏ రోజుకారోజు ఆన్‌లైన్ లావాదేవీలు సక్రమంగా చేయాలని చెప్పారు.

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించారు. నరసరావుపేట నియోజకవర్గం ప్రజలు పలువురు వివిధ సమస్యలపై అర్జీలను అందించారు. వీటిని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజలతో సావధానంగా మాట్లాడడంతోపాటు ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాయకులు

పారిశుధ్య కార్మికుల సమస్యపై ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నెల మొత్తం పని చేసినా పూర్తి వేతనాలు ఇవ్వడం లేదని, అరకొర వేతనాలతో ఎలా బతకాలని మున్సిపల్ పారిశుధ్య బదిలీ కార్మికులు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వద్ద వాపోయారు. పని చేసినన్ని రోజులు వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరుతూ శనివారం వినతి పత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను ఎమ్మెల్యేకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ వివరించారు. ఆరేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 40 మంది కాంట్రాక్ట్ కార్మికులకు పని చేసిన అన్ని దినాలకు వేతనాలు ఇవ్వడం లేదని, మిగతా కార్మికులతో పాటు 8 గంటలు పని చేస్తున్నారని చెప్పారు. ఔట్ సోర్సింగ్ కార్మికులతో పాటు వీరి పేర్లు ఏపి ఔట్సోర్సింగ్ కార్పొరేషన్‌లో నమోదైనా వివక్ష ఎందుకని అడిగారు. పట్టణీకరణ పెరిగి నరసరావుపేట జిల్లా కేంద్రమైన నేపథ్యంలో కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సంబధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్, నాయకులు నరసింహారావు, జక్కుల శ్రీను, వై.ఇంద్రయ్య, కొమ్ము మరియదాసు, కె.దేవదానం, సమాధానం, నాగరాణి, జొన్నలగడ్డ వీరయ్య, జి చందు, గోదాల చిట్టిబాబు, యు.రాజు, ఎ.లతా, వి.నాగమణి, పత్రా కోటేశ్వరరావు, జె.ప్రేమ్‌కుమార్, షేక్ ఖాదర్‌వలీ, జి.రాంబాబు, సెల్వి, జగన్నాథం, సాల్మన్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాలు

రైతు శిబిరాల కూల్చివేతకు ఖండన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గ్యారంటీకి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ సరిహద్దుల్లో ఏడాదిగా ఆందోళన చేస్తున్న రైతు శిబిరాలను పోలీసులు బల ప్రయోగంతో తొలగించడం దారుణమని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఖండించారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్‌ఆర్‌టి సెంటర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంవద్ద శనివారం నిరసన తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర బృందంతో చర్చల సమయంలో చేపట్టిన ఈ అణచివేత చర్యతో రైతులు, రైతు ఉద్యమాల పట్ల మోడీ ప్రభుత్వ కర్కశ వైఖరి మరోసారి వెల్లడైందన్నారు. రైతులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలు, ట్రాలీలు, నిర్మాణాలను పోలీసులు జేసీబీలతో నేలమట్టం చేయటం అమానుషమన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పి.వెంకటేశ్వర్లు, టి.ప్రతాపరెడ్డి, టి.సుబ్బారెడ్డి, బి.కోటినాయక్, ఎస్.బాబు, డాక్టర్ కొల్లా రాజామోహన్‌రావు, బాబూరావు, వరహాలు, నిర్మల, ఎస్‌కె.సుభాని పాల్గొన్నారు.

రూ.1.72 కోట్ల మిగులుతో మాచర్ల బడ్జెట్

ప్రజాశక్తి - మాచర్ల

రూ.14,76,79,500 వసూళ్లు, రూ.13,04,30,000 ఖర్చు, రూ1,72,49,500 మిగులుతో మాచర్ల మున్సిపల్ 2025-26 అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. 2024-25 సవరించిన బడ్జెట్ అంచనా వసూళ్ళు రూ9,06,06,959కు గాను ఒక్కసారిగా వసూళ్ళు రూ.5,70,76,541 పెంపు జరిగి రూ14,76,79,500 మొత్తం వసూళ్ళుగా చూపించారు. నగదు, బ్యాంక్ నిల్వను రూ7,84,81,755గా చూపించారు. ఔవుట్ సోర్సింగ్ జీతాలు రూ.4.67 కోట్లుకు చేరుకున్నాయి. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌తో కలిపి ప్రజారోగ్య కార్యకలాపాలకు రూ.4.46కోట్లు కేటాయించారు. బిల్డింగ్ అప్లికేషన్స్‌పై ఆదాయంగా రూ.80 లక్షలు, సచివాలయాల అద్దెలు, విద్యుత్‌చార్జీల కింద వ్యయం రూ1,58,40,000గా చూపారు. నీటి పన్ను వసూళ్లను రూ2,15,44,000గా చూపారు. స్థిరాస్తుల బదిలీకి స్టాంప్ డ్యూటీపై సర్‌చార్జీ ఆదాయం రూ.2.50 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల అద్దె రూ.33 లక్షలు, మార్కెట్ అద్దె రూ.11 లక్షలు, మ్యుటేషన్ ఫీజు ద్వారా ఆదాయం రూ.25 లక్షలు, సాధారణ పన్నుల ద్వారా రూ.2.74 కోట్లు, ఖాళీ స్థలాల పన్ను రూ.39.12 లక్షలు, నీటి పన్ను ద్వారా రూ.1.09 కోట్లు, విద్యా పన్నుగా రూ.43.84 లక్షలుగా చూపారు. లైటింగ్ పన్ను రూ.4.80 లక్షలు, స్కావెంజింగ్ పన్ను రూ.54.80 లక్షలు, మురుగునీటి పన్నుగా రూ.54.80 లక్షలు చూపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పోరాట ఫలితం.. తడుస్తున్న పొలం..

ప్రజాశక్తి - క్రోసూరు

పోరాటాల వల్లే పొలాలకు నీటి విడుదల సాధ్యమైందని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా నాయకులు టి.హనుమంతరావు అన్నారు. సాగర్ కాల్వ కింద సాగయ్యే దొడ్లేరు గ్రామ పొలాలను నాయకులు, రైతులు శనివారం పరిశీలించారు. చింతపల్లి మేజర్ కాల్వకు నిరందించాలని ఇటీవల రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. నీటి విడదల సందర్భంగా సాగర్ కెనాల్ ఇరిగేషన్ ఎఇతో హనుమంతరావు మాట్లాడుతూ చివర భూములు వరకు నిరందించేలా పర్యవేక్షించాలని కోరారు. రైతులు కూడా నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని సమన్వయంతో ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు. గతంలో ధాన్యం కొనుగోలులో అవకతవకల వల్ల నష్టపోయిన రైతులు పక్షాన పోరాడామని, దొడ్లేరు సిజిజిబి బ్యాంకులో బంగారం కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కోసం పోరాడామని గుర్తు చేశారు. భవిష్యత్ పోరాటాల్లోనూ రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో పడాల రాంకోటేశ్వరరావు, షేక్ మస్తాన్, యామర్తి రాజారావు, తోట శ్రీనివాసరావు, జిడుగు నరసింహారావు, ఆవుల లక్ష్మిరెడ్డి, కొడవటి ఆంధ్రయ్య, సుఖమంచి మునలయ్య పాల్గొన్నారు.

కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా: నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని గల కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కిండర్ గార్డెన్ విద్యార్థులకు శనివారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోను పాఠశాల చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్, వైల్డ్ యానిమల్స్, నీటి వనరులు, పోషికాహార విలువలు, మంచి అలవాట్లపై నమూనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బర్నబాస్, క్యాంపస్ ఇంచార్జి కోట బాపూజీ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌కు 28 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4 శనివారంలో నిర్వహించే ప్రత్యేక స్పందనకు వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో అర్జీలను ఆయన స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా భూమి వివాదాలు, రెవిన్యూ పరమైన అంశాలు, ఆర్థిక మోసాలకు సంబంధించిన 28 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక అంశాలపై నివేదించాలి

కలెక్టర్లతో సిఎం చంద్రబాబు కాన్ఫరెన్స్ నిర్వహించనున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య అంశాల నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనిపై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ప్రగతి, ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రికి వివరించేందుకు అవసరమైన సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. రాబోవు 3 నెలల్లో అన్ని శాఖల పరంగా నిర్వహించాల్సిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు. ఇదిలా ఉండగా త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాములో భద్రపరిచిన ఈవీఎంలను కలెక్టర్ తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ఫీజు కట్టకుంటే పరీక్ష రాయనియ్యరంట

'తల్లికి వందనం' రాక అప్పులు చేసి కడుతున్నాం

సిపిఎం బృందానికి తెలిపిన గ్రామస్తులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మంచికలపూడి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు వై స్టాలిన్, వై బ్రహ్మేశ్వరరావు, మహేషలకు ప్రజలు పలు సమస్యలు తెలిపారు. 45 సంవత్సరాలుగా తోపులో నివాసముంటున్నామని, ఇళ్లపట్టాలకోసం అనేకమార్లు అధికారులచుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. కంతంరాజుకొండూరులో గత ప్రభుత్వం పొలాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చారని అక్కడికి వెళ్లి ఉండే పరిస్థితి లేదన్నారు. తాము నివాసముండే ప్రాంతంలోనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.మరి కొందరు మాట్లాడుతు ఫీజు కడితేనే పిల్లలకు పరీక్షలు రాపిస్తామని చెబుతున్నారని తల్లికి వందనం ఇవ్వక పోవడంతో ఈ సమస్య వచ్చిందని వాపోయారు. మంచి కలపూడిలో స్కూలు గ్రౌండ్ చినుకు పడితే చిత్తడి అవుతుందని, పిచ్చిమొక్కలు తొలగించి మెరక తోలించాలని, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు.

హోదా కార్పొరేషన్.. వసతులు మృగ్యం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిరుపేదల దళితలమైన తాము అనేక సంవత్సరాలుగా 220 ఎకరాల సొసైటీ భూమిని 130 మంది రైతులు సాగు చేసుకుంటున్నారని, నేటికీ ఆ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవని, దీనివల్ల ప్రభుత్వ పథకాలు అమలు కావడం లేదని రైతులు వాపోయారు. అధికారులకు విన్నవించుకున్నా సమస్య పరిష్కరిం చలేదన్నారు. దళితవాడకి సంబంధించిన స్మశాన భూమి పల్లంలో ఉంటడంతో కొద్దిపాటి వర్షానికే మోకాలి లోతు నీళ్లు వస్తాయని, చనిపోయినవారి స్మశానానికి తీసుకెళ్లాలంటే సమస్యగా ఉందని, లంకభూముల రోడ్లు సరిగా లేవని తెలిపారు. గ్రామాన్ని ఎంటిఎంసిలో విలీనం చేశాక ఏసమస్య పరిష్కారం కావడం లేదన్నారు.సచివాలయం అధికారులు ఎంటిఎంసికి వెళ్లమని చెబుతున్నారని అక్కడ పట్టించుకు నేవారు లేరని వాపోయారు. సిపిఎం ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, నాయకులు వుద్దంటి దుర్గారావు, వల్లూరి భారతి పాల్గొన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు

28న మండల కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి- ఫిరంగిపురం

సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వచ్చిన సమస్యలపై ఈ నెల 28వ తేదీన ఫిరంగిపురం మండల కార్యాలయం వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు కోరారు. శనివారం తక్కెళ్ళపాడు గ్రామంలో ఫిరంగిపురం మండల సిపిఎం పార్టీ సమావేశం మార్పులహోచ్‌మెన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అప్పారావు మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే ముందు అనేక వాగ్దానాలు చేసిందని వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు . .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .మిర్చికి ,పొగాకు కు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల కౌలు రైతులు ,పేద రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. సమావేశంలోసిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి ఎస్కే. మస్తాన్ వలి మండల నాయకులు జి .వెంకటేశ్వర్ రావు, రామారావు, మార్పుల వెంగళరెడ్డి పాల్గొన్నారు.

మంగళగిరిలో పలువార్డుల్లో నాయకుల పర్యటన

మంత్రి ఇలాకాలో సమస్యల కొలువు

సిపిఎం ప్రజాచైతన్య యాత్ర బృందానికి వెల్లువెత్తిన పట్టణ ప్రజల విన్నపాలు

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్నంలోని రత్నాల చెరువులోని 21, 22 వార్డుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా చైతన్య యాత్ర జరిగింది. యాత్ర బృందానికి ప్రజలు అనేక సమస్యలు వివరించారు. రత్నాల చెరువులో అర్హులైన వృద్ధులకు పింఛన్లు రావడం లేదని, వితంతు పింఛనూ రావడం లేదని, రేషన్‌కార్డులు ఇవ్వడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, ఎక్కడ మురుగు అక్కడే నిలిచి పోవడంతో దోమలతో, రోగాలతో ఇబ్బందులు పడుతు న్నామని ప్రజలు తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితంలేదని తెలిపారు. 21,22 వార్డుల్లో సంవత్సరాల తరబడి రోడ్లు వేయలేదని , ఎన్నిమార్లు సమస్యలు విన్నవించిన పరిష్కారానికి నోచుకోలేదని సిపిఎం నాయకులకు తెలిపారు. అనంతరం సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ మాట్లాడుతూ ప్రజా సమస్య పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర జరుగుతుందని తెలిపారు. యాత్ర సందర్భంగా ప్రజల నుండి వచ్చిన సమస్యలన్నిటిని అధికారుల దష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తేదీన కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రత్నాల చెరువులో గతంలో ఎన్నడు మౌలిక వసతులు కల్పించలేదని అన్నారు. సిపిఎం ఎమ్మెల్యే నిమ్మగడ్డ రామ్మోహన్రావు 1995లో విద్యుత్ సరఫరాను ఈ ప్రాంతానికి ఏర్పాటు చేశారన్నారు. 4దశాబ్దాలుగా నివాసముంటున్న పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వలేదన్నారు. వారికి వెంటనే ఈ ప్రాంతంలో నివాసముంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా నివాసం ఉంటున్న కొన్ని కుటుంబాలల మహిళలు మతి చెందారని, వారి స్థానంలో ఇంటి యజమానికి ఇంటి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, ఎం బాలాజీ, సిపిఎం పి బాలకృష్ణ, ఎం చంద్రారావు, జె శివ భవన్నారాయణ, గోలి దుర్గాప్రసాద్, ఈ కాటమరాజు, ఈ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కాగా సిపిఎం యాత్రలో ఐదు సంవత్సరాల సుజిత్ అనే బాలుడు సిపిఎం జెండాను పట్టుకొని యాత్రలో తిరిగారు. బాలుడుగా ఉండి సిపిఎం జెండాను పట్టుకొని తిరగడంతో యాత్రకు ఆకర్షణగా నిలిచాడు. గోపాలకృష్ణా సెంటర్‌లో బృంద సభ్యులకు డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.

అనుకూలంగా ఉన్నవారికే పథకాలు

ప్రజాశక్తి - తాడికొండ

ప్రభుత్వ పథకాలను అధికారపార్టీ నాయకులు గండికొడుతున్నారని, పంట నష్టపరిహారం కూటమి నాయకులకు అనుకూలంగా ఉన్నవారికే అందేలా చేస్తున్నారని, సిపిఎం నాయకుల బృందానికి తెలిపారు. శనివారం మోతడక, తాడికొండలో పర్యటించిన సిపిఎం జిల్లా నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్‌మాట్లాడుతు మోతడకలో 40 సంవత్సరాల నుంచి ఇల్లు నిర్మించుకొని బి-ఫారాలు పొందిన వారికి నేటి వరకు పట్టాలు అందించలేదన్నారు. తాడికొండ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలన్నారు.చెంచు కాలనీలో రోడ్లు డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండి,రోడ్లు సక్రమంగా లేవని అన్నారు. 400 కుటుంబాలు నివసిస్తున్నారని కనీసం వారిని పట్టించుకున్న వారు లేరని బృందానికి కాలనీ వాసులు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, మోతడక గ్రామ కార్యదర్శి భద్రయ్య, ఇమ్మడి నాగేశ్వరరావు,జోషి, సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడికొండలో మాట్లాడుతున్న కంచుమాటి అజయ్‌కుమార్

అవయవదానంపై విస్తృత ప్రచారం అవసరం

ప్రజాశక్తి-గుంటూరు : కళ్ళు, అవయవ, దేహదానంపై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాతసేవకుమార్ అన్నారు. ప్రజాలోచన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఒ సమావేశ మందిరంలో శనివారం కళ్ళు, అవయవ, దేహదానం ఆవశ్యకతపై వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సేవాకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో ఈ అంశంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నారన్నారు. అశాస్త్రీయమైన నమ్మకాల వల్ల ప్రజల ఆలోచన విధానాలలో వెనుకబాటు తనం ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు బి.కైలాస్‌నాథ్ మాట్లాడుతూ మరణానంతరం కళ్లదానం ద్వారా పదిమందికి చూపు తెప్పించవచ్చుని, బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి గుండె, లివరు, కిడ్నీలు వంటి అన్ని ప్రధాన అవయవాలు అవసరమైన వ్యక్తులకు వైద్యులు అమరుస్తారన్నారు. స్వచ్ఛంద సేవకుడు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ పూర్తి స్థాయిలో చైతన్యం కలిగించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమానికి ప్రజాలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

వంద పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు, వంద పడకల ప్రభుత్వ సాధన కమిటీ సభ్యులు శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని ద్వారకా నగర్ లో గల ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్లో సమావేశంలో అనేక విషయాలు చర్చించారు. మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని చినకాకాని గ్రామ పరిధిలో గల యార్లగడ్డ వెంకన్న చౌదరి క్యాన్సర్ ఆసుపత్రి స్థల ఆవరణలో పది ఎకరాల్లో నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు. ఇందుకు నిధులకు మంజూరు చేసిన మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల పాటు ప్రజల అండదండలతో ఉద్యమం చేసిన ఫలితంగా మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కమిటీలో ఇద్దరిని సాధన కమిటీ నుండి సభ్యులుగా తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. డిజైన్ బాగా చేశారని చెప్పారు. జి ప్లస్ త్రీ కి ప్రపోజల్ కూడా మంజూరు చేయడం జరిగిందని వారు చెప్పారు. సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ వంశీకృష్ణ, కో కన్వీనర్ నన్నపనేని నాగేశ్వరావు, వంద పడకల సాధన కమిటీ సభ్యులు గంజి చిరంజీవి, ప్రజా ఆరోగ్య వేదిక కార్యదర్శి ఏ జయరాజు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు, ఎస్ బాలకష్ణ, జేవి రాఘవులు, ఎస్ ఎస్ చెంగయ్య, ఎం నాగేశ్వరావు, పి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసానితో పౌర సంస్థల భేటి

శంకర్ విలాస్ బ్రిడ్జిపై చర్చ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర అభివృద్ధికి శంకర్ విలాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జిల్లా ప్రజలకు మరింత ఎక్కువగా ఉపయోగపడే విధంగా జరగాలని పలు పౌర సంస్థల ప్రతినిధులు శనివారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఎల్చూరి వెంకటేశ్వర్లు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి. మల్లికార్జునరావు, ప్రముఖ విద్యావేత్త మాస్టర్ మైండ్స్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఎన్. మోహన్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రముఖ ఆర్కిటెక్ట ఇంజనీర్ కుటుంబరావు లతో కలిసి శంకర్ విలాస్ ఫ్లైఓవర్ నూతన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు పై చర్చించారు. శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ తోపాటు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అరండల్ పేట, బ్రాడీపేట 4వ లైన్ బ్రిడ్జి కింద 60 అడుగుల రహదారి మరియు బ్రాడీపేట అరండల్ పేట 5వ లైన్ ల వద్ద 45 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మిస్తామని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. సర్వీస్ రోడ్స్ 25 అడుగుల వెడల్పుతో ఉంటాయని, గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురు పిల్లర్ల మధ్య అడ్డుగోడ లేకుండా పూర్తిగా రాకపోకలకు అవకాశం ఉండే విధంగా కషి చేస్తామని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర రావు తెలిపారు. ఈ సమావేశంలో గుంటూరు నగర కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

యువ ఇంజినీర్లదే భవిష్యత్తు : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

యువతకు ఎంతో భవిష్యత్తు ఉందని, వారికి ఉన్న మేధా శక్తిని ఉపయోగిస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని ఆ దిశగా అధ్యాపకులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కిట్స్ యువ 2కే25 కార్యక్రమానికి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పెమ్మసాని మాట్లాడుతూ నేటి యువత అమెరికా, ఆస్ట్రేలియా, యూకేకు ఎక్కడికైనా వెళ్లినా వినూత్న ఆలోచనలు చేసిన వారే ఉన్నత స్థాయికి వెళ్తున్నారని తెలిపారు. సమస్యలకు పరిష్కారం కనుగొన్న నాడే విద్యార్థులకు వినూత్న ఆలోచనలు ఉద్భవిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సమస్యల నుంచి ఒక పరిష్కారాన్ని వెతకండి. అదే మీ బిజినెస్ ఐడియా అవుతుందన్నారు. తాను అమెరికా వెళ్ళిన తొలిరోజుల్లో ఇబ్బందులు పడ్డానని, నేడు అమెరికాలో ఉన్న టాప్ 200 కంపెనీలో నాదొక బెస్ట్ కంపెనీగా అమెరికాలో ఒక గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించగలిగానని ఆయన చెప్పారు. కిట్స్ విద్య సంస్థ చైర్మన్ కోయ సుబ్బారావు, ఇన్ఫోసిస్ డెలివరీ హెడ్ నర్రా సురేష్ , కిడ్స్ విద్యాసంస్థల సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ కె హరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి బాబు పాల్గొన్నారు.

చలపతి విద్యార్థులతో కేంద్ర మంత్రి

"భయం నీ కలలను మింగేస్తుంది. బద్ధకం నీ లక్ష్యాలను చంపేస్తుంది. అనుమానం నీ నమ్మకాన్ని నాశనం చేస్తుంది. నమ్మిన విషయాన్ని భయపడకుండా అమలు చేసిన వ్యక్తి వ్యవస్థగా మారగలడు." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మోతడకలోని చలపతి ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం సాయంత్రం జరిగిన చలపతి ఎడ్యుకేషనల్ సొసైటీ 30వ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌తో కలిసి చంద్రశేఖర్ పాల్గొన్నారు. గతంలో విద్యార్థులకు తగిన సాంకేతిక సమాచారం ఉండేది కాదని, చదువుకునేందుకు తగిన సౌకర్యాలు కూడా లేవని ఇప్పుడు అన్ని అందుబాటులోకి వచ్చినా కొంత ఒమది విద్యార్థులు వెనుకబడుతున్నారని అన్నారు. చలపతి ఎడ్యుకేషనల్ సోసైటీ అధినేత మాజీ ఎమ్మెల్యే వై. ఆంజనేయులు , కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమరియా, బిజెపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం, మాజీ డిజిపి ఎం. మాల కొండయ్య, వై. సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది పంగులూరి ఆంజనేయులు చౌదరి మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంజనేయులు చౌదరి(ఫైల్)

నరసరావుపేట బార్‌అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పంగులూరి ఆంజనేయులు చౌదరి శనివారం మృతి చెందారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నరసరావుపేట పట్టణంలోని ప్రయి వేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు. గతంలో ఆంజనేయ చౌదరి 13వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు. ఎన్నో ప్రతిష్టాత్మక కేసులు వాదించి పల్నాడు జిల్లాలో సీనియర్ న్యాయవాదిగా పేరుగాంచారు. ఆంజనేయ చౌదరి మృతి పట్ల నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎంపి లావు శ్రీకష్ణ దేవాదాయ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నరసరావుపేట బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న గంగుల పెద్దిరెడ్డి

పి4 సర్వేపై లింగంగుంట్లలో గ్రామసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం లోని లింగంగుంట్ల అగ్రహారం సచివాలయం-2లో శనివారం పి4 సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు గంగుల పెద్దిరెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు అట్టడుగు స్థాయి కుటుంబాలను పేదరికం నుండి పైకి తీసుకురావటం ద్వారా ఆరోగ్య, సంపన్న, సంతోష ఆంధ్రప్రదేశ్ సాధించడం పి4 లక్ష్యమన్నారు. ధనవంతులు, సహాయం చేసే ఆలోచన ఉన్న వారి సహాయం పొందడం ద్వారా జీరో పేదరికం లక్ష్యం దిశగా సర్వే జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గోవిందరావు, పంచాయతీ సెక్రెటరీ హరి కుమారి, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నీటి కుంట పనులను ప్రారంభిస్తున్న నాయకులు

సేద్యపు నీటి కుంటలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి మండలం కండెపూడి గ్రామంలో సేద్యపు నీటి కుంటలకు శనివారం భూమి పూజ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడి పివి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేద్యపు నీటి కుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2025 26 జూన్ నాటికి 300 నీటి కుంటలు మంజూరు అయ్యాయని చిన్న సన్నాకార రైతులు సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సత్తెనపల్లి మండలం కంటిపూడిలో కారసాల శ్రీనివాసరావు పొలంలో నీటికుంటకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరావు, టిడిపి నాయకులు కోమటిరెడ్డి శ్రీనివాసరావు ,పచ్చ సుధీర్ గ్రామ పార్టీ నాయకులు నారాయణ ,సదాశివరావు, కారసాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేద్యపు నీటి కుంటల పనులు ప్రారంభం

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం అచ్చంపేట మండలంలో పలు గ్రామాల్లో నీటి కుంటలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీవో సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం సిద్ధలింగమూర్తి ఆదేశాల మేరకు అచ్చంపేట మండలం ఎంపీడీవో కోయ శ్రీనివాసరావు సూచనల మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్య దర్శులు, సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ కూలీలు మెట్లు, జూనియర్ ఇంజనీర్ బి.రమణ మూర్తి టెక్నికల్ అసిస్టెంట్లు రాజ వర్ధన్, శేషారావు అన్ని గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

సేద్యపు నీటి కుంటల ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, వర్షాభావ పరిస్థితుల్లో పొలాలకు సాగునీటిని అందించడానికి ఉపయోగపడతాయని ఎంపిడివో ఫణికుమార్ అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన లక్షయాభై వేల సేద్యపు నీటి కుంటల త్రవ్వే పనుల్లో భాగంగా మండలంలోని కంభంపాడు గ్రామనికి చెందిన రైతు వెలనాటి నరసింహారావు పొలంలో సేద్యపు నీటి కుంట (ఫారం పాండ్) పనులను ఆర్.పణికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో నాగ శ్రీనివాస్, జూనియర్ ఇంజనిర్ గోపీ, టెక్నికల్ అసిస్టెంట్లు లుర్దు బాబు, కిషోర్, పంచాయితీ కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వేమూరి లక్ష్మి, దుర్గ, నాగ మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు జూలకంటి సత్యనారాయణరెడ్డి, వెలనాటి నరసింహారావు, కారుమంచి లింగయ్య, కారుమంచి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ కష్ణ, కారుమంచి నరసింహారావు, కావూరి రామస్వామి, కంచర్ల కష్ణయ్య పాల్గొన్నారు.

నెమలికల్లులో ఎన్‌టిఆర్ విగ్రహం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి మండలం నెమలికల్లు గ్రామంలో ఎన్టీ రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, మద్దులూరి మాల కొండయ్య పాల్గొన్నారు. తెలంగాణకు చెందిన టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, తెలంగాణ మాజీ టీడీపీ జనరల్ సెక్రటరీ బక్కని నర్సింహులు ఎమ్మెల్యేలకు, నాయకులకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావును ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు.


ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

సూచనలు లేని స్పీడ్ బ్రేకర్లతో ఇబ్బందులు

ప్రజాశక్తి - అమరావతి

పల్నాడు జిల్లా అమరావతిలో ఆర్ అండ్ బి అధికారులు ఇటీవల కొన్ని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. వాటిపై సూచన బోర్డులు, రేడియం స్టిక్కర్లు, పెయింటింగ్‌లు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారు. స్పీడ్ బ్రేకర్లు గమనించ కుండా సడన్ బ్రేక్ వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అధికారులు తక్షణమే రేడియం స్టిక్కర్లు, బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సమస్య రాకుండా చెరువులన్నీ నింపాలి

ప్రజాశక్తి - అమరావతి

ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఎంతో ముఖ్యమని ఆర్కే యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపించడంతో చెరువులు ఎండిపోతున్నాయని సాగర్ కాలం ద్వారా నీటిని వదిలి గ్రామాల్లో ఉన్న చెరువులు కుంటలు నింపుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యఅధికంగా ఉందనీ, సమస్య తీరాలంటే చెరువుల నిండుగా నీరు ఉండాలని ఆయన అన్నారు. ఎన్నో జీవరాసులు చెరువులు, కుంటల ద్వారా నీటిని తాగి తమ ప్రాణాన్ని నిలుపుకుంటున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

గీతమ్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

సాంస్కృతిక కార్యక్రమంలో అలరిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్‌లో గీతమ్స్ విద్యాసంస్థల వారి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, ఏ. జి. పి. ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు గుండాల స్వెనోమ్, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ కౌన్సిలర్ నక్క రమణారావు, పివి సురేష్ బాబు హాజరయ్యారు. ముందుగా అతిథుల చేతుల మీదుగా చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేసి బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు నారాయణ రమేష్ గీతమ్స్ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉన్నత చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ఆర్యవైశ్య విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన అవసరం లేదని తన దృష్టికి తీసుకువస్తే ఆర్థికంగా అండగా ఉంటానని ఆర్యవైశ్య సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు అన్నారు. నరసరావుపేట పట్టణానికి చెందిన పెరుమాళ్ళ కోటేశ్వరరావు, సునీత దంపతులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గుజరాత్ పారుల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న కుమారుడి కళాశాల ఫీజులు చెల్లించలేక సహాయం చేయాలని కోరడంతో స్పందించిన సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు ద్వారా సేకరించిన రూ.60వేలు శనివారం విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. సహాయం కోరి వచ్చిన వారికి అండగా నిలుస్తున్న అత్తులూరి సుబ్బారావుకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పట్టణ ప్రముఖులు ఆర్యవైశ్య పెద్దలు అభినందిస్తున్నారు. పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం చీఫ్ ఆర్గనైజర్ టి.రాష్ణ, జిల్లా ఉపాధ్యాక్షులు జి.శ్రీనివాసరావు, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు దొగిపర్తి విజయ్, ప్రధాన కార్యదర్శి మస్తాన్ నాని, గోవర్ధన్, కోటేశ్వరరావు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న సుబ్బారావు

ఏవోకు సత్కారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మిర్చి కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి శాంతికి ఎండిఓ కార్యాలయం లో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు శనివారం ఘనంగా సత్కరించారు. 9211 రకానికి చెందిన మిరప విత్తనం ఒక లాట్ నెంబర్‌లో కల్తీ విత్తనాలు వచ్చాయి. దీంతో వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. కంపెనీతో చర్చలు జరిపారు. ఆమె పరిహారం వచ్చే విధంగా రైతుల పక్షాన్ని నిలిచారు. ఒక్కొక్క ప్యాకెట్‌కు రూ. 2వేలు మరల వచ్చే పంటకు మరొక ప్యాకెట్ ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. శాంతి సేవలను ప్రజాప్రతినిధులు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైస్ ఎంపీపీ చాంద్ భాష, పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, రాష్ట్ర అభ్యుదయ రైతు అవార్డు గ్రహీత దర్శి శేషారావు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం విద్యార్థినీలకు కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్‌పై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమం పాల్గొన్న సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ రావలి శాంతి వర్ధన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని లక్ష్య సాధన దిశగా కెరీర్ ప్రారంభించాలన్నారు. తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మర్యాదపూర్వకంగా మెలగాలని వారి సూచనలు పాటించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యార్థి దశ నుండిధైర్యం, మానసిక, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.ఎల్ బాలశౌరీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఉద్యానవన పంటలకు అనేక ప్రోత్సాహకాలున్నా యని సత్తెనపల్లి ఉద్యానవన శాఖ అధికారి డి నవీన్ కుమార్ రైతులకు వివరించారు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ పామాయిల్ సాగు వెదురు సాగు రాయితీలు గురించి రైతులకు వివరించారు. వెదురుకి ఎకరానికి 24000 రాయితీ పామాయిల్ ఎకరా నికి 15200, అరటికి ఎకరానికి 15000 రూపాయలు రాయితీ లభిస్తుందనిఅన్నారు. ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్త డాక్టర్ ఎం నగేష్ మాట్లాడుతూ మిరపలో ఖర్చు తగ్గించుకునే విధానాలు, కోత అనంతరం యాజమాన్య పద్ధతులు నల్ల తామర గురించి తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో నంది గామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి టిడిపి నాయ కులు ఆళ్ళ సాంబయ్య గ్రామ ఉద్యాన సిబ్బంది వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ తదితరులు

ఉపాధి హామీ నిధులతో నీటి కుంటలు

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా క్రోసూరు మండలం అందుకురు గ్రామపంచాయతీలో సేద్యపు నీటి కుంటకు ఎంపిడిఓ జి శ్రీనివాసరావు భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన రైతు పొలంలో వాలును బట్టి వర్షపు నీరు వచ్చి నిలబడే లోతట్టు ప్రాంతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తిగా ప్రభుత్వ నిధులతో ఉచితంగా పంట సంజీవని (సేద్యపు నీటికుంట)ను నిర్మించుకోవచ్చని తెలిపారు. నీటి కుంటలు పంట బెట్టకాలం లో పంట సంజీవనిగా పైరును కాపాడుకొనేందుకు నీటి కుంటలు పశువులకు, మేకలకు, గొర్రెలకు దప్పిక తీర్చేందుకు, గుంతలో చేరిన ఒండ్రు మట్టి ఎరువుగా వాడుకొనేందుకు ఇతరత్రా ఉపయోగపడతాయని ఎంపిడిఓ తెలిపారు. ఆసక్తి ఉన్న యస్‌సి, యస్‌టి, చిన్న సన్నకారు రైతులు ఫీల్డ్ అసిస్టెంట్స్, ఏపిఓ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జిల్లా నీటియాజమాన్య సంస్థ వారిని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఓ వెంకటేశ్వర్లు , గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు వాసిరెడ్డి వెంకట్రావు, చావామురళీ, దిగుమర్తి వెంకటగిరి, చావా నాగేశ్వరరావు, వెంకటస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉండవల్లి శ్రీదేవి

ఎస్సీల అభ్యున్నతికి రూ.341 కోట్లు : శ్రీదేవి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎస్సీల అభివద్ధికి రూ 341 కోట్లు విడుదలైనట్లు రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి చెప్పారు. శనివారం తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని సమస్త కార్యాలయంలో ఈడి దుర్గా భవానితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీలు అభివృద్ధికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. ఇది ఇలా ఉండగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ శనివారం కార్యాలయానికి వచ్చారు. ఆయనకు చైర్పర్సన్ శ్రీదేవి స్వాగతం పలికారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందటానికి మీరు చేసిన కృషి అమోఘమని ఈ సందర్భంగా కొనియాడారు.

సోల్జర్స్ డే - పేరెంట్స్ డే వేడుకలు

ప్రజాశక్తి చేబ్రోలు

పొన్నూరు పట్టణంలోని వివేక ఫోస్టెర్ స్కూల్లో శనివారం వివేక సోల్జర్స్ డే - పేరెంట్స్ డే వేడుకలు జరిగాయి. సందర్భముగా పాఠశాల డైరెక్టర్ యు. సుకుమార్ బాబు మాట్లాడుతూ దేశానికి నిజమైన సేవ చేస్తున్న సోల్జర్లను సన్మానించుకోవడం, గౌరవించుకోవడం , వారిని ఆదర్శంగా చూపిస్తూ చిన్నారుల మదిలో దేశభక్తి పెంపొందేటట్లు , దేశం పట్ల బాధ్యతగా పెరిగేలా విద్యార్థుల ఆలోచనలు ఉత్తేజపరిచేందుకే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. వివేక స్కూల్లో , నిజంగా సైనికులుగా పనిచేస్తున్న, సైనికులుగా పని చేసిన తల్లిదండ్రుల చేతుల మీదుగా ఎస్ఓఎఫ్, ఒలంపియాడ్ లోను పాఠశాల అకాడమిక్ బహుమతులను, విద్యార్థులకు అందజేయటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో శిరీష, షబీనా, రాధిక, లక్ష్మీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి రూలర్ ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫార్మసీ కళాశాలల నుండి 120 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ సిస్టర్ నిర్మల జ్యోతి దివిస్ లేబరేటరీస్ ప్రతినిధులు రామకష్ణ, ప్రతాప్ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.ప్రశాంతి, సమ న్వయ కర్తలు వి.జోజిబాబు, సిహెచ్.భార్గవ్‌గోపి పాల్గొన్నారు.

సీఎం, విద్యాశాఖ మంత్రికి 1998 డీఎస్సీ అభ్యర్థుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

అయ్యా సీఎం చంద్రబాబు.. విద్యా శాఖ మంత్రి లోకేష్ మా గోడు ఆలకించండి అని 1998 డీఎస్సీ రిమైనింగ్ క్యాండిడేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాపోయారు. డీఎస్సీలో మిగిలిన 1350 మంది వారి బాధలను ఆలకించాలని విన్నవించారు. 2023 ఏప్రిల్‌లో ఓపెన్ మెరిట్ ప్రాతిపదికన జరగగా ఎంటిఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల ఉద్యోగాలు రాకుండా పోయాయని తెలిపారు. వారంతా రోడ్డున పడక ముందే న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని వారు కోరారు. న్యాయం చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వారు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాసులు, వైయస్ గోవిందరావు, సుహాసిని, షేక్‌మీరావలి, జగ్గయ్య, జయరామయ్య, శ్రీనివాసులుపాల్గొన్నారు.

రేపటి చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

రమణారంగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 24వ తేదీన జరుగు పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అన్నారు. శుక్రవారం ఎంటి ఎంసీ పరిధిలోని ప్రాతూరు రోడ్డులో ఆటో డ్రైవర్స్ ను కలిసి, రమణారంగా పార్లమెంట్ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రవాణా రంగం సంక్షోభంలో ఉందని దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులపై విపరీతంగా ఫైన్లు వేసే జీవో నెంబర్ 21ని వెంటనే రద్దు చేయాలని, ఈ చట్టం వలన రవాణా రంగ కార్మికులకు ముప్పు ముంచుకు వచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 21 అని రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. తక్షణమే జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెంచిన టోల్ ట్యాక్స్ ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మరియదాసు, శ్రీను, రాజు, శ్యామ్, ఆశీర్వాదం, అబ్రహం పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్‌తో మాట్లాడుతున్న వేముల దుర్గారావు

చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించండి

శిక్షణలో డిపిఒ బి. నాగ సాయికుమార్

ప్రజాశక్తి - చేబ్రోలు

గృహాల నుండి వెలువడే ఘన వ్యర్థాల సేకరణపై శనివారం పంచాయితీ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం చేబ్రోలులో నిర్వహించారు. చేబ్రోలులోని (ఎల్ టి సి) స్థానిక శిక్షణ కేంద్రం (ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు) దగ్గర చేబ్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ శిక్షణ నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు గ్రామంలో ఇండ్లు, దుకాణాలు, కంపెనీలు నుండి బిన్ - బ్యాగ్ విధానంలో ఘన వ్యర్థాల ను (చెత్త) సేకరించాలనే అంశంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. బిన్ (డబ్బా)లో తడిచెత్త రోజు, బ్యాగు(రైస్ బ్యాగ్)లో ఘన వ్యర్థాలు వారానికి ఒకసారి సేకరించిన చెత్త వలన వానపాముల ఎరువు, ఇతర ప్లాస్టిక్ ఘన వ్యర్థాలను రీసైకిల్ చేయడానికి వీలుగా ఉంటుందని అవగా హన కల్పించారు. కార్యక్రమములో చేబ్రోలు ఎంపిడిఓ కె లలిత, ఈఓపిఆర్‌డి ఉషారాణి, వట్టి చెరుకూరు మండల ఎఓ, ఈఓపిఆర్అండ్ ఆర్‌డి, చేబ్రోలు స్వచ్ఛభారత్ మిషన్ మండల కోఆర్డినేటం, పంచాయితీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు (క్లాప్ మిత్రాలు) గ్రీన్ గార్డులు పాల్గొన్నారు.

పంట కుంటలతో రైతులకు ప్రయోజనం

ప్రజాశక్తి - చేబ్రోలు

గొడవర్రు, గుండవరంలో ఫారం పాండ్స్ (పంట కుంటల) ప్రారంభం. ప్రపంచ జల దినోత్స వం సందర్భంగా చేబ్రోలు మండలంలోని గొడవర్రు, గుండవరం గ్రామాలలో శనివారం ఫారంపాండు (పంట కుంట) లను ప్రారంభించడం జరిగిందని ఎన్ఆర్ఇజిఎస్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఆనందమోహన్ తెలిపారు. పంట కుంట ప్రారంభ కార్యక్రమంలో గొడవర్రు సర్పంచ్ బి జానకి దేవి, గుండవరం సర్పంచ్ సిహెచ్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఆనందమోహన్‌ను ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని సర్పంచులు రైతులు ఘనంగా సన్మానించారు. ఇరుగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సర్పంచులు, గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : మండలంలోని విషదల అడ్డ రోడ్డు సమీపంలోని ఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. పర్యావరణానికి నీరు ఎంతో అవసరం అని, నీరు లేని ప్రపంచం ఊహించుకోవడం కష్టమని, 1993లో ఐక్యరాజ్య సమితి స్థాపించిన నీటి దినోత్సవం ప్రపంచానికి అవగాహన కల్పించడం అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఈడి తిలక్ బాబు, సీతారామయ్య వివిధ శాఖల అధిపతులు రెహమాన్, రాము, నాగేశ్వరావు , సౌజన్య, కేఎస్ఆర్, బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: గొరుజవోలు గుంటపాలెం ,అన్నపర్రు, పాలపర్రు గ్రామ పంచాయతీల లో ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి పెదనందిపాడు మండలాల్లో పంట కుంటల భూమి పూజ ప్రారంభించడం జరిగినది. ఎంపిడిఓ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు పంట కుంటల వల్ల ఉపయోగాలు వివరించి, ప్రతి రైతు వారి పొలంలో ఉపయోగించుకోవాలని తెలపడం జరిగినది. అలాగే ఉపాధి హామీ పథకం లో ఎక్కడ అవినీతి జరగడానికి వీలులేదని ఆ విధంగా గనక జరిగినట్లయితే వారి పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు: ఫారం పాండ్స్ (పంట కుంటల) తో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది అని ఎంపీడీఓ కే.శివ పార్వతి అన్నారు.మండలం లోని తుమ్మల పాలెం గ్రామంలో ఫారం పాండ్స్ ప్రారంభం. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పంట కుంటల వలన భూగర్భ జలాల వృద్ధిరేటు పెరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు, గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పాలక్ వర్మతో దిలీప్ భేటీ

ప్రజాశక్తి - చేబ్రోలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఏఐసిసి కార్యదర్శి, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు డా. పాలక్ వర్మను పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిలీప్ కలిసి దుశ్శాలువతో సన్మానించి, మెమెంటో అందజేశారు. శనివారం గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యం లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలక్ వర్మ తొలుత గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలాధ్యక్షుల నుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో పొన్నూరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా చిలకపాటి సింహాద్రి

నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా చిలకపాటి సింహాద్రి. శనివారం చైర్మన్ కె కల్పనా చేతుల మీదుగా సింహాద్రి బాధ్యతలు తీసుకున్నారు. సందర్భంగా చైర్మన్ కల్పనా మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడాలని కల్పనా అన్నారు.

బి.వీ.ఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ప్రపంచ నీటి దినోత్సవాన్ని వాటర్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ శనివారం ప్రతిపాడు మండలం బి.వీ.ఆర్ జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వాటర్ ఎయిడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ మానవ మనుగడకు నీరు ప్రధానం కనుక ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించాలని కోరారు. నీరు వృధా చేయటం వల్ల భవిష్యత్తులో అత్యంత ఖరీదైన వనరుగా చూడవలసి వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా టెక్ని కల్ కోఆర్డినేటర్ సునీల్, అడ్మిన్ ఆఫీసర్ సాయి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న ఎసిసి సిమెంట్ కార్మికులు

108వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 108వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై యహెూశోవ, ఎం సుబ్బారావు, ఎండి ఇస్మాయిల్, ఆర్ ఇజ్రాయిల్, గురవయ్య కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ బెనర్జీ, జి కొండ, నాగేశ్వరరావు, అంకయ్య సాంబయ్య, వై రమాదేవి, దుర్గ భవాని, శారద, సారమ్మ, డి రమణ, లక్ష్మి, సామ్రాజ్యం, డి నాగమల్లేశ్వరి, వి రిబ్కా, బేబీమ్మ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మంజుల భవానీ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి

వేసవిలో ప్రజలు దాహార్తి తీర్చేందుకు నారా లోకేష్ స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వినియోగ దారుల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ మంజుల భవాని తెలిపారు. శనివారం పోలకంపాడు హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఎడ్ల బలప్రదర్శన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజాశక్తి - తెనాలి

ఆలపాటి శివరామ కృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు, కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాట్లను వేమూరు ఎమ్మెల్యే, ఆహ్వాన కమిటీ చైర్మన్ నక్కా ఆనందబాబు శనివారం పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించిన ఆనందబాబు మాట్లాడుతూ ఎడ్ల బల ప్రదర్శనకి సుమారు 100ఎడ్లు వస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట టెక్నికల్ కమిటీ సభ్యులు ఆలపాటి నారాయణ చౌదరి, కన్నెగంటి వెంకటరామయ్య, గోగినేని రమేష్, ఎర్ర నాగేశ్వరరావు, కుదరవల్లి శ్రీనివాసరావు, వేమూరి శేషగిరిరావు, కామినేని రాము, సుంకర హరికష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ శివాచారి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - పెదకాకాని

డాక్టర్ శివాచారి (ఫైల్)

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శివాచారి ఆకస్మిక మృతి చెందారు. మూడేళ్లుగా వెనిగండ్ల ప్రాథమిక వైద్య శాలలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శివచారి గత రాత్రి ఛాతి నొప్పితో విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. వైద్యులు గుండె పోటుగా గుర్తించి వైద్యం అందించినప్పటికి ఫలితం లేకపోయింది. మెడికల్ క్యాంపులతో ప్రతి గ్రామంలో స్వయంగా పాల్గొనే డాక్టర్ ఇకలేరన్న విష యాన్ని ప్రజలు జీర్ణించుకో లేకపోయారు. డా.శివచారి సొంత గ్రామం ఒంగోలు కావటంతో ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

తాగునీటి సరఫరాకు రేపు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

హెచ్.యల్.ఆర్ నుండి ఏ.టి అగ్రహారం రిజర్వాయర్‌కు తాగునీటి సరఫరా ప్రధాన పైప్‌లైన్‌పై స్లూయిజ్ వాల్వ్ మారుస్తున్నందున ఈనెల 24న రిజర్వాయర్లకు, గహాలకు త్రాగు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు హెచ్.యల్.ఆర్ రిజర్వాయర్ పరిధిలోని గహాలకు, ఎ.టి అగ్రహారం రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీ, గుజ్జనగుండ్ల, స్తంబాల గరువు, వికాస్ నగర్ రిజర్వాయర్లకు, స్వర్ణభారతి నగర్ ప్రాంతంలోని గహాలకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. 25వ తేదీ ఉదయం నుండి యథావిధిగా నీటి జరుగుతుందని, కావున నగర ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకొని సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ముగిసిన జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో రెండ్రోజులపాటు జరిగిన యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరి నుండి పట్టాభి చైతన్య, ఇందుమతి, సాయిఫణికిరణ్ (బాపట్ల), యమ్.రామారావు, మల్లెల సాయి (ఎన్‌టిఆర్), ఎం.మేఘన, ఏ.స్వరాజ్యలక్ష్మి (గుంటూరు), ఓ.మరియబాబు, బి రామలక్ష్మిప్రియ (పల్నాడు), యమ్.హరి.ప్రియ, యమ్.గాయత్రి (కృష్ణా)జిల్లాల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని, వీరు ఈనెల 28న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను నెహ్రూ యువ కేంద్ర యూత్ అధికారి కిరణ్మయి, నోడల్ అధికారి డాక్టర్ జె.వి సుధీర్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జయశైలజ, తదితరులు అభినందించారు.

హిందూ ఫార్మసీలో దివిస్ ల్యాబొరేటరీస్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రముఖ ఔషధ తయారీ సంస్థ దివిస్ లాబొరేటరీస్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ కార్యక్రమానికి దివిస్ లాబొరేటరీస్ హెచ్.ఆర్.డి. ప్రతినిధులు కె.రామకృష్ణ, కె. ప్రతాప్‌రాయుడు పర్యవేక్షణలో విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూలో 50 మందిని ఎంపిక చేసినట్లు, వారందరికీ దివిస్ లాబొరేటరీస్ మేనేజ్ మెంట్ నెల రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్.ఆర్.డి. మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష , ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దివిస్ కంపెనీ ప్రతినిధి

మీకు నచ్చితేనే చేయండి..

విజ్ఞాన్ నిరులోత్సవ్‌లో యాంకర్ ప్రదీప్ మాచిరాజు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు ఏదైనా పనిని ప్రారంభించే ముందు మీకు నచ్చితేనే చేయండని యాంకర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న జాతీయస్థాయి స్పోర్ట్స్, కల్చరల్ ఫెస్ట్ 'నిరులోత్సవ్ 2కె25' శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఏం సాధించాలన్నా ధైర్యం, ఆత్మస్థైర్యం ఉండాలి. అవి ఉంటేనే విజయం మీ సొంతమవుతుందన్నారు. విద్యార్థినుల్లో సవాళ్లను అధిగమించే సామర్థ్య లక్షణాలు ఉంటాయని, మీరు అనుకుంటే ఏదైనా సాధించగలుగుతారన్నారు. ఏప్రిల్ 11న తను నటించిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సినిమా విడుదల అవుతుందని, సినిమాను అందరూ ఆదరించాలని కోరారు. కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి మాట్లాడుతూ సాంకేతికత నిరంతరం మారిపోతుందని, ప్రతి విద్యార్థికి ఫైటింగ్ స్పిరిట్, ఫ్లెక్సిబుల్ మైండ్‌సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఉండాలన్నారు. నేర్చుకునే తత్వాన్ని ఎప్పుడూ ఆపకూడదన్నారు. విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తి అలవడుతుందన్నారు. ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందజేశారు.మొత్తం 45 ఈవెంట్లు నిర్వహించగా, విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో సినిమా హీరోయిన్ దీపిక పిల్లి, ఎస్‌బిఐ మేనేజర్ కె.ప్రియాంక, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యాంకర్ ప్రదీప్

వరస రాజీనామాలతో వైసిపి డీలా

నాయకుల వరస రాజీనామాలతో వైసిపి నాయకులు కుదేలవుతున్నారు. పోయే వారు పోతారు.. ఉండే వారు ఉంటారన్న ధోరణిలో ఆ పార్టీ అధినేత వైఎస్‌జగన్ వ్యవహరిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. వైసిపిలో అంతర్గత కుమ్ములాటలు, కూటమి పార్టీలతో చెలిమి వల్ల అధికారంలో ఉన్నప్పుడు అన్ని హంగులు, దర్పం అనుభవించి ప్రతిపక్షంలోకి రాగానే తమకు అవమానాలు ఎదురవుతున్నాయని పార్టీని విడిచిపోతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వైసిపి అధికారంలో ఉండగానే పార్టీ టిక్కెట్లు రావని తెలిసి అనేక మంది నాయకులు గుడ్‌బై చెప్పి టిడిపి, జనసేనలో చేరారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఘోర పరాజయంతో మరికొంత మంది పార్టీ నుంచి తప్పుకున్నారు. తాజాగా పదవి కాలం ఉన్నా ఇంకా పలువురు నేతలు పార్టీ నుంచి తప్పుకుంటున్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు ఇంకా నాలుగేళ్లపాటు ఎమ్మెల్సీ పదవి కాలం ఉంది. అయినా ఆయన ఎమ్మెల్సీ పదవికి, వైసిపికి రాజీనామా చేశారు. అలాగే గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు అవిశ్వాసాన్ని ఎదుర్కోలేక ముందస్తుగానే రాజీనామా అస్త్రం సంధించారు. మేయర్ పదవిని నాలుగేళ్లపాటు అనుభవించి తనకు కూటమి ప్రభుత్వం నుంచి అవమానాలు ఎదురయ్యాయని పదవి నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు, జిల్లా నాయకులకు కనీస సమాచారం ఇవ్వకుండా ఆయన పదవి నుంచి తప్పుకోవడంపై ఆ పార్టీ నాయకులు ఆత్మ రక్షణలో పడిపోయారు. టిడిపికి సహకరించేందుకు వీలుగా ఆయన పార్టీ నుంచి తప్పుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. అవిశ్వాసం పెట్టాలంటే 42 మంది సభ్యులు కోరం కోసం అవసరం కావడం, టిడిపికి ప్రస్తుతం 32 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా 11 మందిని తమ వైపునకు తిప్పుకోవాల్సి ఉండటంతో టిడిపి వారికి అనేక ఇబ్బందులు పొంచి ఉన్నాయి. దీంతో వారితో అంతర్గత అవగాహన కుదుర్చుకుని మేయర్ రాజీనామా చేశారని వైసిపిలో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాత్కాలిక మేయర్‌గా డిప్యూటీ మేయర్ సజీలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించింది. అలాగే చిలకలూరిపేటలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం కష్టపడిన తనను అప్పటి సిఎం జగన్ నాలుగేళ్ల పట్టించుకోకపోయినా వైసిపిలోనే కొనసాగిన రాజశేఖర్ ఎమ్మెల్సీ పదవి పొంది రెండేళ్ల అనుభవించి ఇప్పుడు పార్టీకి, ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంకూడా పార్టీలో కలకలం రేపింది. ప్రతిపక్షంలో ఉండగా ఎదురయిన ఇబ్బందుల కన్నా అధికారంలో ఉన్నప్పుడే ఆయన అనేక ఇబ్బందులను చవిచూశారని పార్టీ పెద్దలు చెబుతున్నారు. జిల్లాలో ఎక్కువ మంది నాయకులు అధికారం లేకపోతే ఉండలేని స్థితిలో ఉంటున్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ కూడా టిడిపి తరుపున ఎమ్మెల్సీగా ఎన్నికయి 2021లో వైసిపిలో చేరారు. మూడు రాజధానుల ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న తరుణంలో ఆయన టిడిపి నుంచి వైసిపిలో చేరడం కూడా అప్పట్లో సంచలనంగామారింది. కానీ వైసిపిలో అధికారంలో ఉన్నంత కాలం ఉండి చివరిలో టిడిపిలో చేరారు.

ఇప్పుడు వైసిపిపై ఆయన నిత్యం చేస్తున్న విమర్శలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అలాగే మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణ మూర్తి 2 019లో వైసిపి నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2024 వరకు పార్టీలో కొనసాగి సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. దీంతో ఆయనపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. ఏడాది ముందే ఎమ్మెల్సీ పదవి కోల్పోయారు. టిడిపిలో చేరిన ఆయనకు ఎమ్మెల్యే టిక్కెట్టు వస్తుందని ఆశించినా అదీ రాలేదు. కనీసం ఎమ్మెల్సీ పదవి వస్తుందని భావించినా అదీ దక్కలేదు.కూటమి ప్రభుత్వంలో కేవలం టిటిడి బోర్డు సభ్యుడి పదవి మాత్రమే దక్కింది. ఇలా ఎన్నికల ముందు అనేక మంది రాజీనామా చేయగా గత 9 నెలల కాలంలో మరికొంత మంది పార్టీని వీడారు. వరస రాజీనామాలతో వైసిపి కృంగిపోతోంది. కొత్త నాయకులు ఎవ్వరూ వైసిపిలోకి రావడం లేదు.

(ఎ.వి.డి.శర్మ)

కిచెన్, రూఫ్ గార్డెన్లకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర-స్వచాంధ్ర నినాదం స్ఫూర్తితో అక్టోబర్ 2 నాటికి క్లీన్-గ్రీన్ గుంటూరు సాధనకు ప్రజల భాగస్వామ్యంతో కృషి చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో రూఫ్ గార్డెనింగ్, హోం కంపోస్ట్ తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో హోం కంపోస్ట్ తయారీ తద్వారా కిచెన్, రూఫ్ గార్డెన్లను ప్రోత్సహిస్తామన్నారు. ఏప్రిల్ 15వ తేదీలోపు ప్రత్యేకమైన యాప్ ద్వారా నగరంలో హోం కంపోస్ట్, కిచెన్ గార్డెన్లను ఎంత మంది చేపడుతున్నారు, నూతనంగా చేపట్టడానికి ఎంతమంది ఆసక్తి చూపుతున్నారు అనే రిపోర్ట్ సేకరిస్తామన్నారు. రిపోర్ట్ ఆధారంగా వారందరికీ కంపోస్ట్ ఎరువు, అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూరగాయలు, పండ్లు వంటి ఆహార పదార్థాలు రసాయన మందుల వినియోగంతో ప్రజారోగ్యానికి పెనుప్రమాదంగా మారిందని, జిఎంసి పరిధిలో కిచెన్, రూఫ్ గార్డెన్ల పెంపు ద్వారా ప్రజలు ఆరోగ్యకరమైన కూరగాయలు తీసుకోడానికి వీలు కలుగుతుందన్నారు. ఉద్యాన శాఖ డిడి రవీంద్రబాబు మాట్లాడుతూ పురుగుమందులు వినియోగించకుండా పండించే పంటలకు ఉద్యావన శాఖ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. తొలుత ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి సద్వినియోగంపై ఐటిసి ఎంఎస్‌కె రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడిహెచ్ శ్రీనివాసరావు, ఉపాసెల్ పిఓ రామారావు, గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఎకాలజీ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఫౌండర్ చెలికాని సీతారామయ్య, ప్రభుత్వ మహిళా కాలేజీ బోటనీ హెచ్ఓడి సంతోషి కుమారి, గ్రీన్ కార్పోరేషన్ కన్సల్టెంట్ శివప్రసాద్, మిద్దె తోటల గ్రూప్ అడ్మిన్ కష్టకుమారి, ఐటిసి ఎంఎస్కే నారాయణ, గ్రీన్ కోర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్

ఆస్తి పన్ను బకాయిలు చెల్లింపునకు 9 రోజులే గడువు

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలను చెల్లించటానికి మార్చి వరకే (9 రోజులే) గడువు ఉన్నందున యజమానులు వెంటనే బకాయిలు చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 30, 31వ తేదీల్లో సెలవు రోజులైనా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని, కావున పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలన్నారు. వడ్డీపై ఎలాంటి రాయితీ లేదని, నెలాఖరు దాకా వేచి ఉండకుండా ఆస్తి, ఖాళీస్థలం, నీటి పన్నులు పూర్తిగా చెల్లించాలన్నారు. పన్ను చెల్లించని వారిపై ఇప్పటికే సీజ్‌లు, ట్యాప్ కనెక్షన్‌ల తొలగింపు చర్యలు చేపట్టామన్నారు. అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆస్తిపన్ను వసూళ్లలో పూర్తిస్థాయిలో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యర్థాలను రోడ్లు, కాల్వల్లో వేస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు : నగరంలోని కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకొని, వ్యర్థాలను ఆయా సేకరణ ఏజెన్సీలు గానీ, జిఎంసి ప్రజారోగ్య వాహనాలకు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం కమిషనర్ పట్టాభిపురం, స్తంభాలగరువు, శ్యామలానగర్, సాయినగర్, బంజారానాయక్ కాలనీ, ఎన్‌జిఒ కాలనీ, వెంకటరామణ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోకుండా వ్యర్థాలను రోడ్లపై, కాల్వల్లో వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్యామల నగర్ శివారులోని సాయినగర్‌లో రోడ్డు వెంబడి భారీ చెట్లను నరికేసిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్‌బాబు, ఏసిపి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు రైల్వే స్టేషన్ తూర్పు వైపు ఎస్‌సిఆర్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యుడుగా ఉన్న పాశం సైదయ్య ఇటీవల మరణించారు. తోటి ఆటో డ్రైవర్లు రూ.60వేలు సేకరించి, శనివారం కొత్తపేట సిఐ వీరయ్య చౌదరి చేతులమీదుగా ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో ఎస్‌సిఆర్ యూనియన్ సభ్యులు హెచ్.సెబాస్టిన్, వై.సాంబశివరావు, ఎస్ వెంకటేశ్వర్లు, జి.సుధీర్, ఎస్కే.నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందచేస్తున్న సిఐ వీరయ్య చౌదరి

మరణించిన కార్మికుడి కుటుంబానికి పరిహారం

ప్రజాశక్తి-గుంటూరు : విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలకసంస్థ అండగా ఉంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. ఇటీవల ఇంజినీరింగ్ విభాగం, వెహికిల్ షెడ్‌లో విధులు నిర్వహిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి సిహెచ్.రోశయ్య మరణించగా, వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా క్రింద రూ.2 లక్షలు, మట్టి ఖర్చులు రూ.15వేల చెక్‌ను శనివారం కమిషనర్ అందించారు. అలాగే కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలు, పి.ఎఫ్. కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాధిపతులను, సూపరింటెండెంట్లను ఆదేశించామని తెలిపారు.